

# చైతన్యరథం



సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

దేశం పట్ల అద్వానీ ఆదర్శప్రాయమైన కృషి చేశారు. అంకితభావం కనబరుస్తూ తనకు తాను గుర్తింపు పొందారు. పండితుడు. రాజనీతిజ్ఞుడుగా దేశానికి అసాధారణమైన సేవలను అందించారు. ఆయనతో కలిసి పనిచేసే అవకాశం నాకు దక్కింది. అద్వానీ ఆప్యాయత స్వభావం అందరికీ స్ఫూర్తిదాయకం. అలాంటి వ్యక్తికి భారత రత్న రావడం సంతోషకరం. ఎల్‌కే అద్వానీ గారికి నా ప్రత్యేకమైన అభినందనలు - నారా చంద్రబాబునాయుడు

## అద్వానీకి భారతరత్న హర్షణీయం: అచ్చెన్నాయుడు

4

## వైసీపీకి అభ్యర్థుల కరువు: కన్నా

5

ఇంటికి వెళ్లి మరీ దాడి

## తహసీల్దార్ దారుణ హత్య

4

## ఎల్‌కె అద్వానీకి భారత రత్న



రాజకీయ భీష్ముడు, మాజీ ఉప ప్రధాని, బీజేపీ వ్యవస్థాపకుల్లో ఒకరైన ఎల్‌కే అద్వానీకి భారతరత్న పురస్కారాన్ని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రకటించింది.

11

### చంద్రబాబు అభినందనలు

4



# పదవి కోసం.. ప్రలోభ దేబిరింపు

## అప్పుడు ఒక్క ఛాన్స్.. ఇప్పుడు ఒక్క బటన్

- ఓటమిని పదేపదే అంగీకరిస్తున్న జగన్
- దెందులూరు సభలోనూ రిపీట్ రిపీట్
- వైఫల్యాలను దాచిపెట్టి అబద్ధపు ప్రసంగం
- విపక్షాలపై విషం చిమ్మే కుటిలయత్నం
- వ్యవస్థలను స్తంభింపచేసిన సిద్ధం సభ
- భారీగా ప్రజాధనం దుర్వినియోగం

జగన్ ఓడిపోయాడు. తనకు తానుగా -ఓటమిని ముందే ఒప్పుకున్నాడు. అదే విషయాన్ని పదే పదే -'సిద్ధం' సభలతో చెప్పుకుంటున్నాడు. ఎప్పటికీ గెలిచే అవకాశమే లేదని చెప్పుకుంటూనే ఉన్నాడు. చారిత్రక ఓటమి ఎంత ఘనంగా ఉంటుందో రుచి చూపించడానికి రాష్ట్ర ప్రజానీకాన్ని మానసికంగా 'సన్నద్ధం' చేస్తున్నాడు. తనపై పట్టు సాధించిన ప్రత్యర్థులపై విషం వెదజల్లడానికి 'సిద్ధ'మయ్యాడు. కల్పితాలు కలబోసి.. కుట్రలు జతచేసి.. అభాండాలు అతికించి.. అతి తెలివి జోడించి.. -గెలుపు యజ్ఞాన్ని భగ్నం చేసే మారీచ పాత్ర పోషిస్తున్నాడు.

2



ముఖ్యమంత్రి జగన్ ప్రసంగం వినలేక మధ్యలోనే వెళ్లిపోతున్న జనం

21 కౌంట్‌డౌన్ **కామెంట్రీ**



విపక్షాలపై విషం చిమ్మడమే ధ్యేయంగా దెందులూరు సిద్ధం సభ సాగింది. ఎప్పటిలాగే.. పథకాల అబద్ధాలతోనే ప్రసంగాన్ని పూర్తిచేశాడు జగన్.

కనుసొంపుగ ఉందునులే
జగను చూపు మేడిపండు!
తొక్కవొలిచి చూడగానె
కనిపించును బోడిగుండు!!

మండుతున్న కడుపులకు
పురాణాల పలుకులేల
నిరుపేదల బతుకులకు
ఇంత కూడు పెట్టగలవ!!

నీరుగారె.. ఆశలు
సొలిపోయె ప్రాణాలు..
ఇకనైనా ఆపవయ్య
పిట్టలదొర మాటలు!

దెందులూరు సిద్ధంలో
పసలేని ప్రసంగం..
విపక్షాలపై చిమ్మెను
జలగన్న మహా విషం..!

-మహాదేవ

## 5, 6 తేదీల్లో చంద్రబాబు రా..కదలిరా సభలు

అనకాపల్లి, ఏలూరు, చిత్తూరు పార్లమెంట్ పరిధిలో మూడు సభలు

2



యుద్ధానికి ముందే..

## ఓటమి ఒప్పుకున్న పిరికిపంద జగన్

- తల్లిని, చెల్లిని తరిమేసినవాడు మహిళా పక్షపాతా?
- ఓటమి భయంతో అవాకులు, చెవాకులు
- మండిపడ్డ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

5

## ప్రజల భద్రత పట్టని జగన్



- ఆస్తుల రక్షణపైనే శ్రద్ధ
- తహసీల్దార్ రమణయ్య హత్య శాంతి భద్రతల దుస్థితికి అద్దం పడుతోంది
- వైసీపీ నేతల అవినీతికి అడ్డుతగిలిన అధికారులపై వేధింపులు, దాడులు
- హెూంమంత్రి ఎవరో ఎమ్మెల్యేలకే తెలియదు
- మండిపడ్డ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

4



## సైకో పాలనలో ఉద్యోగుల ప్రాణాలకు రక్షణ కరవు

- ఆత్మహత్యలొద్దు.. ఆత్మస్థైర్యంతో ఉండండి
- నరహంతక జగన్ పాలనని అంతమొందిద్దాం
- ఉద్యోగులకు టీడీపీ యువనేత లోకేష్ పిలుపు

4

చైతన్యరథం

# పదవి కోసం.. ప్రలోభ దేబిరింపు

## అప్పుడు ఒక్క ఛాన్స్.. ఇప్పుడు ఒక్క బటన్..

- ఓటమిని పదేపదే అంగీకరిస్తున్న జగన్
- దెందులూరు సభలోనూ రిపీట్ రిపీట్
- వైఫల్యాలను దాచిపెట్టి అబద్ధపు ప్రసంగం
- విపక్షాలపై విషం చిమ్మే కుటిలయత్నం
- సర్వవ్యవస్థలను స్తంభింపచేసిన సిద్ధం సభ
- భారీగా ప్రజాధనం దుర్వినియోగం

### *జగన్ ఓడిపోయాడు..*

తనకు తానుగా -ఓటమిని ముందే ఒప్పుకున్నాడు. అదే విషయాన్ని పదే పదే -'సిద్ధం' సభలతో చెప్పుకుంటున్నాడు. ఎప్పటికీ గెలిచే అవకాశమే లేదని చెప్పుకుంటూనే ఉన్నాడు. చారిత్రక ఓటమి ఎంత ఘనంగా ఉంటుందో రుచి చూపించడానికి రాష్ట్ర ప్రజానీకాన్ని మానసికంగా 'సన్నద్ధం' చేస్తున్నాడు. ఎన్నికల రణక్షేత్రంలోకి దిగకముందే ఓటమిని ఖరారు చేసుకున్న భీరులకు ఎలాగూ యుద్ధంతో పనుండదు. కాని -దిగి పోతూ పోతూ.. ప్రత్యర్థులపై బురదచల్లాలన్న పైశాచిక వికృతానందం భీరుల మదిలో విలయతాండవం చేస్తుంది. ఇప్పుడు జగన్‌లో అదే కనిపిస్తోంది. తనపై పట్టు సాధించిన ప్రత్యర్థులపై విషం వెదజల్లడానికి 'సిద్ధ'మయ్యాడు. కల్పితాలు కలబోసి.. కుట్రలు జతచేసి.. అభాండాలు అతికించి.. అతి తెలివి జోడించి.. -గెలుపు యజ్ఞాన్ని భగ్నం చేసే మారీచ పాత్ర పోషిస్తున్నాడు. పెత్తందారుకు అదే పైశాచిక -గెలుపు. మన'స్సాక్షి అంగీకరించకున్నా.. ఆత్మ'సాక్షిని సంతృప్తిపర్చుకోడానికి అర్జునుడితో పోల్చుకుంటూ.. ప్రజలను మాయ చేయడానికి కృష్ణ సారథ్యాన్ని ఆపాదిస్తూ.. ఎన్నికల పులిహోర కలపటం చూస్తుంటే -ముఖ్యమంత్రి గద్దె కూడా సిగ్గుపడి గెంటేసే పరిస్థితి కనిపిస్తోంది. సిద్ధం సభల్లో -ఆత్మస్తుతి, పరనిందకు తప్ప.. పనికొచ్చే విషయం ఒక్కటీ లేదన్నది ఏలూరు జిల్లా దెందులూరు సభతో మరోసారి రుజువైంది.

జగన్ ఐదేళ్ల పాలనలో విధ్వంసానికి గురైన దెందులూరు గడ్డమీద -శుక్రవారం సాయంత్రం వైసీపీ పరివారం ఘన గేదరింపు మధ్య -సిద్ధం సభ శుద్ధదండగలా సాగింది. అటు రవాణా వ్యవస్థ, ఇటు విద్యా వ్యవస్థను, మరోపక్క ప్రజా జీవనాన్ని స్తంభింపచేసి.. భూనభోఁతరాలు బద్దలవుతున్నట్టు వికటాట్టహాసంగా కొలువుదీర్చిన సిద్ధం వేదికమీద -జగన్ రొడ్డకొట్టుడు ఉపన్యాసంతో సరిపెట్టడం.. ఓటమిని మళ్లీ మళ్లీ ఒప్పుకోవడమే.

'57 నెలల్లో మీ బిడ్డ 124సార్లు బటన్ నొక్కాడు. మీకు మరింత డబ్బు కావాలంటే -నా కోసం ఒక్క బటన్ రెండుసార్లు నొక్కండి. ఒకసారి ఎమ్మెల్యే ఎన్నికల కోసం.. రెండోది పార్లమెంట్ ఎన్నికల కోసం. లేకుంటే.. మీరు పొందుతున్న లబ్ధి మాయమవుతుంది. పథకాలు రద్దవుతాయి' -అంటూ బ్లాక్‌మెయిలింగ్ ఉపన్యాసానికి ఉపక్రమించడం.. జగన్‌ను ఓటమి భయం ఎంత భయానకంగా వెంటాడుతుందో దెందులూరు సభతో అర్థమైంది. గత ఎన్నికలకు ముందు 'ఒక్క ఛాన్స్' అంటూ జనాన్ని మోసం చేసిన జగన్ -వచ్చే ఎన్నికలకు 'ఒక్క బటన్' ఉచ్చులో ఇరికించే బ్లాక్‌మెయిల్ కుట్ర ప్రస్ఫుటమైంది.

సిద్ధమా.. సిద్ధమా.. సిద్ధమా..? అంటూ గొంతు చించుకోవడంతో మొదలైంది జగన్ ప్రసంగం. మరో చారిత్రక విజయాన్ని అందుకునేందుకు మీరంతా సిద్ధమా? -అంటూ బలవంతంగా తోడ్కొని వచ్చిన జనాన్ని జగన్ ప్రశ్నించారు. ఆ చారిత్రక విజయం తెలుగుదేశం, జనసేన కూటమిదన్న భావన జగన్ ప్రశ్నలో స్ఫురించింది. ఇంటింటి భవిష్యత్తును మరింత మార్చేందుకు మీరు సిద్ధమా? అన్నపుడూ.. విధ్వంసానికి గురిచేసిన వైసీపీ కాదు, పునఃర్నిర్మాణానికి నడుంకట్టిన తెలుగుదేశం గుర్తుకొచ్చింది. రామాయణ, మహాభారతాల్లోని ప్రతి పాత్రలను విపక్షాలకు అంటగట్టడంలో -జగన్‌లోని పైశాచిక ఆనందమే ప్రజలకు వినిపించింది. విపక్షాలను తోడేళ్లతో పోల్చి ఆత్మానందాన్ని పొందిన జగన్ -వచ్చే ఎన్నికల్లో తాను ఒంటరికానని, జనమే తనవెంట ఉన్నారని భ్రమలను వాస్తవాలుగా చూపించే ప్రయత్నమే చేశారు. -'నాకున్న సైన్యం, బలం.. దేవుడు, ప్రజలే. వచ్చే ఎన్నికల రణక్షేత్రంలో మీరంతా కృష్ణుడైతే నేను అర్జునుడిని' అంటూ మరోసారి మోసం చేయడానికి సిద్ధమయ్యారు. వైసీపీ మ్యానిఫెస్టోని మరోసారి పవిత్ర గ్రంథంతో పోల్చిన జగన్ -నెరవేర్చని హామీలను నెరవేర్చినట్టు నమ్మించడానికి విశ్వ ప్రయత్నం చేశారు. రాష్ట్ర అభివృద్ధి మీద, పేదవాడి సంక్షేమంమీద, విద్యా విధానంమీదా.. గ్రామాల పురోభివృద్ధిమీదా శత్రుమూకలు దాడి చేయడానికి సిద్ధంగా ఉన్నాయన్న పెత్తందారు ప్రకటనలు తప్ప.. విధ్వంసానికి గురైన రాష్ట్ర పరిస్థితిని నిజాయితీగా ఒప్పుకోలేక పోవడం -జగన్‌లోని రాజకీయ పరిణితిలేమికి అద్దంపట్టింది. తన పాలనా వైఫల్యాలను విపక్షాలకు అంటగడుతూ.. తనను తిరిగి ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టకపోతే పథకాలతో వచ్చే పైకం దక్కకుండా పోతుందన్న బెదిరింపు కనిపించింది.

గత ప్రభుత్వం హయాంలో రాష్ట్రం దేనికీ నోచుకోనట్టు చిత్రీకరిస్తూనే.. తన పాలనతో ఆంధ్ర రాష్ట్రం ప్రపంచ అగ్రగామి స్థానానికి చేరుకున్నట్టు చెప్పుకున్న గొప్పలు.. వైసీపీ డొల్లతనాన్ని తేటతెల్లం చేశాయి. చెప్పిందే చెప్తూ.. చెయ్యనిదీ చెప్తూ.. అబద్ధాలను రుద్దుతూ.. విపక్షాలపై విషం కుమ్మరించడానికి జగన్ చేసిన ప్రయత్నం దెందులూరు సభలో మరోసారి విఫలమైంది.

రాష్ట్రంలో ప్రజారోగ్యానికి ఉప్పు పాతరేసిన విషయాన్ని మరుగున పెట్టి -కొత్తగా 15 మెడికల్ కాలేజీలు కడుతున్నాం, ఇంటింటికీ మందులిస్తున్నాం అంటూ జగన్ సోది ప్రసంగాన్నే సాగించారు. రాష్ట్రంలో -కొత్తగా 4 పోర్టులు, 10 షిప్పింగ్ హార్బర్లు నిర్మిస్తున్నామని చెప్తూనే.. మహానేత వైఎస్సార్ అడుగుజాడల్లో నడుస్తున్నామని నిస్సిగ్గుగా చెప్పుకోవడం జగన్‌కే సాధ్యమైంది. ఐదేళ్ల పాలనలో చెప్పిన లక్షలాది అబద్ధాలకు ముసుగేసి -అబద్ధాల పునాదులపై ప్రతిపక్షాలు ఎన్నికల ప్రచారం మొదలుపెట్టాయని చెప్పడం.. దిగజారుడు రాజకీయమే.

'ఎన్నికల మేనిఫెస్టోకు విశ్వసనీయత తీసుకొచ్చింది మీ జగనే. 3వేల పెన్షన్ అందాలన్నా.. భవిష్యత్‌లో అది మరింత పెరగాలన్నా.. మీ జగనే రావాలి. ఈ ఎన్నికలు ఎంత ముఖ్యమో ప్రతి ఒక్కరికీ చెప్పాలి. జరుగుతున్న మంచి కొనసాగాలంటే జగనన్న ఉంటేనే సాధ్యమని చెప్పాలి. పేదల సొంతింటి కల నెరవేరాలంటే, రైతు భరోసా కొనసాగాలంటే' అంటూ బేలతనంతో సాగిన ఊకదంపుడు ఉపన్యాసం తప్ప.. సిద్ధం సభలో జగన్ కొత్తగా చెప్పిందేమీ లేదు. చేసిందేమీ లేకపోయినా -మేనిఫెస్టోలో ప్రతిపాదించిన సంక్షేమ పథకాలను వల్లె వేయడం తప్ప.. నిర్మాణాత్మక అభివృద్ధి, రాష్ట్ర పునర్నిర్మాణ ప్రణాళిక, ఉద్యోగ ఉపాధి కల్పన, సంపద సృష్టికి వైసీపీ ఎలాంటి విధానాన్ని అనుసరించబోతోందన్న అంశం జగన్ ప్రసంగంలో ఒక్కటీ లేకపోవడం -సిద్ధం విఫల సభకు కొసమెరుపు.

శనివారంనాటి ఎన్నికల శంఖారావం సభలో ఉభయ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా జిల్లాల్లోని 50 నియోజకవర్గాల నుంచి పార్టీ కేడర్‌ని తరలించడానికి వైసీపీ శ్రేణులు ఎంత కష్టపడ్డాయో.. జగన్ రిపీటెడ్ ప్రసంగాన్ని భరించడానికి క్యాడర్ అంతే కష్టపడినట్టు కనిపించింది. నస భరించలేని జనం బారికేడ్లు దాటుకుని పారిపోయిన దృశ్యాలూ -కెమెరాల కన్ను దాటిపోలేదు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి.. వ్యవస్థలను స్తంభింపచేసి.. జనాన్ని బలవంతంగా తరలించి.. వైసీపీ చేసిన బలప్రదర్శన.. జగన్ ఓటమి ఎంత ఘనంగా ఉండబోతుందో రుచి చూపించడానికే అన్నట్టుంది.

# కేంద్ర నుంచి వైసీపీ సాధించింది శూన్యం

- 31 మంది ఎంపీలు ఉన్నా పార్లమెంట్లో నోరు తెరవలేని స్థితి
- ప్రత్యేక హోదాపై జగన్‌రెడ్డి ప్రకటనలు ఉత్తరకుమార ప్రగల్భాలే
- వైసీపీపై మండిపడ్డ టీడీపీ నేత పెమ్మసాని చంద్రశేఖర్



అమరావతి (చైతన్యరథం): 2024లో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టానికి 10 ఏళ్ల కాలపరిమితి ముగుస్తున్నా రాష్ట్రానికి నిధుల సాధనలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫమయ్యిందని టీడీపీ నేత పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి వైసీపీ ప్రభుత్వం సాధించింది శూన్యమన్నారు. గత 5 ఏళ్లలో వైసీపీ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రం అన్ని రంగాల్లో తీవ్రంగా నష్టపోయిందని మండిపడ్డారు. 25 మంది ఎంపిలు ఇస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని చెప్పిన జగన్ రెడ్డి 31 మంది ఎంపీలను పెట్టుకుని రాష్ట్రానికి ఏం తెచ్చారో చెప్పాలన్నారు. విభజన చట్టంలో కేటాయించిన 11 జాతీయ విద్యా సంస్థలను తెలుగుదేశం ప్రభుత్వం తీసుకొస్తే వాటికి నిధులు కూడా తేలేకపోవడం జగన్ రెడ్డి వైఫల్యం కాదా? అని నిలదీశారు. కేంద్ర ప్రాయోజిత పథకాలకు రాష్ట్ర వాటా నిధులు కూడా ఇవ్వలేక వేల కోట్ల కేంద్ర నిధులను నిరుపయోగం చేయడం తప్ప జగన్ రెడ్డి చేసింది ఏమి లేదన్నారు. "ప్రత్యేక హోదా తీసుకొస్తామని ప్రతిపక్ష నేతగా ప్రగల్భాలు పలికారు జగన్... ఇప్పుడు కనీసం కేంద్రాన్ని నిలదీసే ధైర్యం కూడా చేయడం లేదని, ఏపీకి ప్రత్యేక హోదా అన్న ఊసే లేదు సరికదా? కనీసం పోలవరం, ఏపీకి విభజన చట్టం ప్రకారం రావాల్సిన నిధులు, ఇతర అంశాల గురించి అటు పార్లమెంటులో ఒక్క మాట మాట్లాడే ఎంపీయే కనపడకపోవడం మన దౌర్భాగ్యమన్నారు. కేసులమాఫీ కోసం హోదాని తాకట్టు పెట్టారని, హోదా ఎప్పుడు తెస్తావని ప్రజలంతా వైసీపీని నిలదీయాలన్నారు. కేంద్రం నుండి రాష్ట్రానికి ఏం సాధించిపెట్టారు? రాష్ట్ర అభివృద్ధి కంటే వైసీపీ అభివృద్ధికే ఆ పార్టీ నేతలు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పెమ్మసాని చంద్రశేఖర్ ధ్వజమెత్తారు. యువతకు ఉద్యోగం వద్దు.. విపక్ష పాలనే ముద్దు అన్నట్లుగా జగన్ రెడ్డి తీరు ఉందని, రాష్ట్ర ప్రజలపై అప్పుల కుంపటి పెట్టి పన్నుల వడ్డింపుతో వేధిస్తున్న జగన్ ప్రభుత్వాన్ని ఈ రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని చంద్రశేఖర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# 5, 6 తేదీల్లో చంద్రబాబు రా.. కదలిరా సభలు

### అనకాపల్లి, ఏలూరు, చిత్తూరు పార్లమెంట్ పరిధిలో మూడు సభలు

అమరావతి: రాష్ట్ర వ్యాప్తంగా అధికార పార్టీ అరాచక, అసమర్థ పాలనను ఎండగడుతూ రాబోయే ఎన్నికలకు పార్టీ నాయకులు, శ్రేణులను కార్యోన్ముఖులను చేస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబు వారం రోజుల విరామం అనంతరం ఈ నెల 5వ తేదీ నుండి తిరిగి రా.. కదలిరా బహిరంగసభల్లో పాల్గొననున్నారు. 5, 6 తేదీల్లో అనకాపల్లి, ఏలూరు, చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో జరిగే సభల్లో చంద్రబాబు పాల్గొంటారు. 5న అనకాపల్లి పార్లమెంట్ పరిధిలోని మాడుగుల, ఏలూరు పార్లమెంట్ పరిధిలోని చింతలపూడిలో రా కదలి రా సభలు జరుగుతాయి. 6న చిత్తూరు పార్లమెంటు పరిధిలోని జీడీ నెల్లూరులో రా కదలి రా సభ జరుగుతుంది. ఇప్పటివరకు 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో రా కదలిరా సభలు జరిగాయి.

5వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు చంద్రబాబు ఉండవల్లి నివాసం నుండి హెలీకాప్టర్లో బయలుదేరి 11.25కి అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గం కే కోటపాడు మండలం గుండుపాలెం చేరుకుంటారు. 11.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు గుండుపాలెంలో రా.. కదలిరా బహిరంగసభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.40కి హెలీకాప్టర్‌లో బయలుదేరి ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం చింతలపూడి మండలం కానిపెడ గ్రామంలోని ఆంటోనీనగర్‌కు చేరుకుంటారు. మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 4.30 వరకు అక్కడ బహిరంగసభలో పాల్గొంటారు. సాయంత్రం 4.45కి హెలీకాప్టర్లో బయలుదేరి 5.15కి ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

6వ తేదీ మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంటకు ఉండవల్లి నివాసం నుండి హెలీకాప్టర్లో బయలుదేరి 2.50కి చిత్తూరు పార్లమెంటు పరిధిలోని జీడీ నెల్లూరు మండలం రామానాయుడుపల్లి చేరుకుంటారు. 3 గంటల నుండి సాయంత్రం 4.30 వరకు బహిరంగసభలో పాల్గొని రోడ్డు మార్గంలో 5.00 గంటలకు తిరుపతి విమానాశ్రయం నుండి విమానంలో 6.10కి విజయవాడ విమానాశ్రయం చేరుకుని, ఉండవల్లి నివాసానికి వెళతారు.

చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

# కథ కంచికే..!

ఔనన్నా కాదన్నా -వైసీపీది సంకటస్థితి. సంక్షేమాన్ని ఎవరెస్ట్ స్థాయికి తీసుకెళ్లామని గొప్పలు చెప్పుకునే వైసీపీ -అభ్యర్థుల క్షామంతో పిల్లిమొగ్గలేస్తుంది. అరడై రోజుల ఆపసోపాల కసరత్తు తరువాతా -ఆరో జాబితాను అపనమ్మకంగానే విడుదల చేసింది. జాబితా విడుదల చేసే ప్రతిసారీ -వైసీపీ చెప్పే రొటీన్ డైలాగ్.. ఇదే ఫైనల్ కాదని. జాబితా జాబితాకూ మార్పుచేర్పులు చేస్తూ -ఆరు జాబితాల్లో 82 స్థానాలకు ఇన్‌ఛార్జిలను ప్రకటించుకుంది. కాని -స్క్రూటినీ నిర్ణయాలే పార్టీకి బూమరాంగ్ అవుతున్నాయి. ఇన్నాళ్లూ వీరవిధేయత ప్రదర్శించిన వాళ్లే.. ఇప్పుడు తాడేపల్లి ప్యాలెస్ గేటుముందు నిలబడి 'మీకో దండ'మంటూ శాపనార్థాలు పెడుతున్నారు. పార్టీని వీడుతున్నారు. ప్రకటిత అభ్యర్థులైనా ఫైనల్ జాబితా వరకూ ఉంటారో.. ఉన్నా ఎన్నికల మ్యాచ్ మొదలయ్యే వరకూ పార్టీలో కొనసాగుతారో లేదో స్పష్టతలేని సంకట స్థితి వైసీపీది. కీలకస్థానాల్లోవున్న సిట్టింగులూ చివరిక్షణాల్లో కాడి దించేస్తారేమోనన్న సందిగ్ధం. ప్రకటిత ఇన్‌ఛార్జిలూ -ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసి పార్టీ పెద్దలకు ముఖం చాటేస్తున్నారన్న కథనాలు -వైసీపీ దుస్థితిని తేటతెల్లం చేస్తోంది. పాలనలో ముఖ్యమంత్రి విఫలమై -సర్వేల సాకుతో ఎమ్మెల్యేలను, మంత్రులను దద్దమ్మలుగా చిత్రీకరించిన దుస్సాహసమే ఇందుకు కారణం. కర్నూలు, నరసరావుపేట ఎంపీలు సంజీవ్‌కుమార్, లావు శ్రీకృష్ణదేవరాయలు పార్టీకి దూరమయ్యారు. మంగళగిరి, రాయదుర్గం, పెనమలూరు, తిరువూరు, సత్యవేడు ఎమ్మెల్యేలు ఆళ్ల రామకృష్ణారెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, పార్థసారథి, రక్షణనిధి, కోనేటి ఆదిమూలం పార్టీకి గుడ్‌బై చెప్పారు. తాజాగా మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, ఒంగోలు సిటింగ్ ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డీ వైసీపీని వీడే పరిస్థితి కనిపిస్తుంది. దయనీయ దుస్థితిని దాచిపెట్టి -విపక్షానికి అభ్యర్థులు కరవయ్యారంటూ సొంత పత్రికలో కార్టూన్లు, కథానికలు రాయించటం వైసీపీ దివాళాకోరు రాజకీయానికి సాక్షి. వైసీపీ అరాచక పాలనకు విసిగి.. జగన్ విముక్త ఆంధ్ర కోసం జనం చూస్తున్న తరుణంలో -గెలుపు గుర్రాలెవరూ? అంటూ అభ్యర్థులను వెతుక్కునే పనిలో జగన్ నిమగ్నమవటం వెర్రిబాగులతనమే. అసమర్థుడికి అధికారమిచ్చి ఆగమయ్యామన్న ఆగ్రహం జనంలో స్పష్టమైనపుడు అభ్యర్థులను మార్చి జగన్ సాధించేదేమిటి?

వైసీపీ ఎమ్మెల్యేల దురాగతాలకు లైసెన్సు ఇచ్చిందే జగన్. ప్రజా వ్యతిరేకతను సాకుచూపి సాగనంపుతున్నదీ జగనే. తాడేపల్లి ప్యాలెస్‌లోకి ప్రజా ప్రతినిధుల ప్రవేశాన్ని నిషేధించి.. సీఎం దర్శనాన్నే దుర్లభం చేసిన ఘనతా జగన్‌దే. నియోజకవర్గంలో నువ్వు బలహీనపడ్డావంటూ సిట్టింగ్‌లను ఇప్పుడెలా ప్రశ్నిస్తారు. ఇక్కడ బలహీనపడింది ఎమ్మెల్యేలు కాదు, జగనే. తన వికృత, విధ్వంస, అనాగరిక పరిపాలనతో బలహీనపడ్డాడు. ప్రజల్లోనే కాదు, పార్టీలోనూ. పార్టీ, పార్టీలోని ఎమ్మెల్యేల అరాచకాల పాపమంతా జగన్‌కే చుట్టుకుంది. రాజకీయ ప్రత్యర్థులను వేధించి, వెంటాడి అధికారాన్ని శాశ్వతం చేసుకోవచ్చని జగన్ భ్రమించాడు. అవన్నీ పటాపంచలై.. అప్రతిష్ఠ మూటగట్టుకున్నాడు. అందరికీ అన్నీ ఇస్తున్నానన్న పగటి కలల్లో -పథకాల మాటున సాగుతోన్న దోపిడీని గ్రహించలేకపోయాడు. ఇంత విధ్వంసం జరిగాక -ప్రజలు తనతో ఉండరన్న గ్రహింపునకు రాకపోవడం జగన్ చేస్తున్న మరో పెద్ద తప్పు. వైసీపీ ఎన్ని ఎత్తులు జిత్తులు ప్రదర్శించినా -జగన్‌ను ఇంకోసారి నమ్మడానికి తెలుగు ప్రజలు సిద్ధంగా లేరు. జరిగిన నష్టానికి ఫుల్‌స్టాప్ పెట్టే యోచనలోనే ఉన్నారన్నది కాదనలేని నిజం.

రాష్ట్రానికి ఎన్నికల దగ్గరపడిన తరుణంలో -జగన్ మరోసారి నీతిబాహ్య రాజకీయాలకు తెగబడుతున్నారు. అధికారం చేజిక్కించుకోవడమే లక్ష్యంగా అడుగులేస్తున్నారు. ఎన్నికల సమాయత్తంగా నిర్వహిస్తున్న సిద్ధం సభల్లో ప్రతిపక్ష నేతలను కించపర్చేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం.. పురాణాల్లోని ప్రతి పాత్రలతో పోల్చడం.. జగన్‌రెడ్డి నియంత పోకడలకు నిలువెత్తు నిదర్శనం. తాను అర్జునిడినంటూ, ప్రజలను కృష్ణుడితో పోల్చినంత మాత్రాన.. ప్రజలు మరోసారి తన మాయలో పడతారని అనుకోవడం జగన్ భ్రమ. పైశాచిక ఆనందం కోసం తను దిగజారుతూ.. ముఖ్యమంత్రి స్థాయిని దిగజారుస్తున్న జగన్ వైఖరిని రాష్ట్ర ప్రజానీకం గమనిస్తూనే ఉంది.

ఒకరిని ఒకసారి మోసం చేయొచ్చు. ఒకేసారి అందరినీ మోసం చేయొచ్చు. అందరినీ అన్నిసార్లూ మోసం చేయడం మహా మోసగాళ్లకూ సాధ్యంకాదన్న విషయం జగన్ గ్రహింపునకు రావాలి. జగన్ విముక్త ఆంధ్రను ఆవిష్కరించాలన్న ప్రజా నిర్ణయాన్ని.. జగన్ పదేపదే చెప్పుకునే పైనున్న దేవుడూ మార్చలేడు. ప్రజాస్వామ్యాన ప్రజలే -దేవుళ్లు. జగన్ కథ ముగిసింది. ఇక కంచికే..

# సీమ ద్రోహి.. జగన్

గడిచిన 58 నెలల్లో రాయల సీమకు సీఎం జగన్మోహన్ రెడ్డి చేసిన మేలు ఒక్కటీ లేదు. 2019 ఎన్నికల్లో రాయలసీమలో 52 సీట్లకుగాను వైసీపీకి 49 సీట్లు గెలిపించి గంపగుత్తగా జగన్‌కు అప్పగించారు. జగన్ రాయలసీమ బిడ్డ మాటిచ్చాడంటే చేస్తాడంతే అంటూ ప్రజలు నెత్తిన పెట్టుకొని సీఎం సీటులో కూర్చోబెట్టారు. అప్పటినుంచి మొదలు... సీమ ప్రజలంతా మన బిడ్డ అనుకున్నారు. ఇప్పుడు అది క్యాన్సర్ గడ్డలా మారింది. సరిగ్గా 5 ఏళ్లు తిరిగే సరికి రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి నెట్టేశారు. పరిశ్రమలు లేవు. నాణ్యమైన విద్య లేదు. యువతకు ఉద్యోగాలు లేవు. అభివృద్ధి నిల్. జగన్‌కు మాత్రం కమీషన్లు ఫుల్.

నాడు కృష్ణా మిగులు జలాలపై హక్కు కోరబోమని జగన్‌రెడ్డి తండ్రి బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కు లేఖ రాసి, బచావత్ కమిషన్ రాష్ట్రానికి కల్పించిన హక్కుల్ని తాకట్టు పెట్టారు. నేడు జగన్‌రెడ్డి రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నింటనీ కేంద్రం చేతుల్లో పెట్టారు. టీడీపీ ప్రభుత్వం ఐదేళ్లలో రాయలసీమ ప్రాజెక్టులపై 12,411 కోట్లు ఖర్చు చేస్తే, జగన్‌రెడ్డి నాలుగేళ్లల్లో ఖర్చు చేసింది కేవలం రూ.2,011 కోట్లు మాత్రమే. గాలేరు-నగరికి గత ప్రభుత్వం రూ.2,323 కోట్లు ఖర్చు చేయగా.. జగన్ ఖర్చు చేసింది రూ.795 కోట్లు మాత్రమే. హంద్రీ-నీవాకు చంద్రన్న రూ.4,182 కోట్లు ఖర్చు చేయగా... జగన్ రెడ్డి చేసింది రూ.515 కోట్లే. ఇతర ప్రాజెక్టులదీ ఇదే తీరు. రాయలసీమ దుర్భిక్ష నివారణ మిషన్ (ఆర్‌డీఎంపీ) కింద 23 ప్రాజెక్టులకు 33,862 కోట్లతో టెండర్లు పిలిచి హడావుడి చేశారు.

కర్ణాటకలో అప్పర్ భద్ర ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్‌లో 5,300 కోట్లు కేటాయిస్తే, సీమ నీటి వనరులకు ప్రమాదంగా మారింది. ప్రాజెక్టు పూర్తైతే రాయలసీమ ఎడారేనని తెలిసినా జగన్ మౌనంగా ఉండి సీమకు ద్రోహం చేస్తున్నారు. గత ప్రభుత్వాలు శ్రీకారం చుట్టిన ప్రాజెక్టులను చంద్రబాబు ముందుకు కదిలించారు. కానీ... జగన్ పట్టించుకోలేదు. కొన్ని ప్రాజెక్టుల పనులు చేసినా బిల్లులు చెల్లించక ఎక్కడికక్కడ ఆగిపోయాయి. కర్నూలు జిల్లాలో ఆలూరు, ఆదోని నియోజకవర్గాలకు సాగునీరు అందించేందుకు చంద్రబాబు వేదవతి ఎత్తిపోతలకు శ్రీకారం చుట్టారు. 2019 జనవరిలో ప్రాజెక్టు నిర్మాణానికి 1,942.38 కోట్లు మంజూరు చేశారు. ఫిబ్రవరిలో టెండర్ల ప్రక్రియ పూర్తైంది. పనులు మొదలయ్యాయి. అయితే జగన్ సర్కారు రావడంతో పరిస్థితి మారింది. కాంట్రాక్టు సంస్థ రూ.90 కోట్లు ఖర్చు చేసింది. ప్రభుత్వం పైసా కూడా బిల్లులు చెల్లించకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి.

అనంతపురం జిల్లా మనవడిగా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి ప్రతి ఎకరాకూ సాగునీరిస్తానని జగన్ హామీనిచ్చారు. సత్యసాయి జిల్లాలో జగన్ శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులకూ అతీగతీ లేదు. కొత్తగా ఒక్క ఎకరా కూడా సాగులోకి రాలేదు. టీడీపీ ప్రభుత్వంలో కుప్పం బ్రాంచి కెనాల్ పనులు రూ.475 కోట్లతో 80 శాతం పూర్తయ్యాయి. జగన్ వచ్చాక పైసా ఇవ్వ లేదు. పుంగనూరు బ్రాంచి కెనాల్ విస్తరణను 1,219.93 కోట్లతో చేపట్టనున్నట్టు ఆర్భాటం చేశారు. గతేడాది టెండర్లు ఖరారు చేసినా నిధులు ఇవ్వక పోవడంతో పనులు మొదలు కాలేదు. గత ప్రభుత్వంలో శ్రీకారం చుట్టిన ఆర్డీఎస్ కుడి కాలువ, వేదవతి ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణ పనులు ఆగిపోయాయి.

హంద్రీనీవా ప్రాజెక్టు ఫేజ్-1 కింద మిగిలిన పనులను రెండేళ్లలో పూర్తి చేస్తానన్న హామీనీ జగన్ విస్మరించారు. నంద్యాల జిల్లాలో బిల్లులురాక పనులు ఆగిపోయాయి. అనంతపురం జిల్లా రైతాంగానికి జీవనాధారమైన హంద్రీనీవా ప్రాజెక్టు చేపట్టాలని మూడు దశాబ్దాల క్రితం ఎన్టీఆర్ హయాంలో నిర్ణయించారు. తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ఫేజ్-1, ఫేజ్-2కు కలిపి రూ.13,635 కోట్లకు పరిపాలనా అనుమతులు ఇచ్చారు. నాలుగేళ్ల క్రితం వరకూ 11,535 కోట్లు ఖర్చు చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో దాదాపు రూ.4,182 కోట్లు ఖర్చు పెట్టారు. వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో కేవలం ప్రాజెక్టు నిర్వహణ ఖర్చులకే నిధులు విదిల్చారు.

జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జలవనరుల ప్రాజెక్టుల నిర్వీర్యం చేయడాన్ని చూసి విపక్షనేత చంద్రబాబు తట్టుకోలేకపోయారు. అందుకే గత ఏడాది అగస్టులో పెన్నా టు వంశధారకు తెలుగు తల్లి జలహారం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్టుల్లో పని తీరును ప్రజలకు తెలియజేశారు. కర్నూలు నుంచి శ్రీకాకుళం వరకు యాత్ర సాగించారు. కీలక ప్రాజెక్టుల్లో నత్తనడకన సాగిన పనిని, జరిగిన అవినీతిని బయటపెట్టారు. రాష్ట్ర రూపాన్ని మార్చే నదుల అనుసంధానం ప్రక్రియకు జగన్ ప్రభుత్వం చేసిన నష్టాన్ని తెలియజేశారు. మేధావులు, జలవనరుల నిపుణులు సైతం చెప్పలేని విధంగా ప్రాజెక్టుల విధ్వంసం పేరుతో ప్రజంటేషన్ ఇచ్చారు.

చంద్రబాబుకు జలవనరుల మీద ఉన్న పట్టు, మక్కువ ఈ సంఘటనతో చెప్పవచ్చు. బహుశా అందుకేనేమో గత 5 ఏళ్లల్లో రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూలేని విధంగా రూ.68వేల కోట్లు ఖర్చు చేసి 62 ప్రాజెక్టులను చేపట్టి 23 ప్రాజెక్టులను పూర్తి చేసి, 32.02 లక్షల ఎకరాలకు ఆయకట్టు స్థిరీకరణ, 7 లక్షల ఎకరాలకు నూతన ఆయకట్టు అందించారు. కాని జగన్ 22,165.46 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. రివర్స్ టెండరింగ్ పేరుతో కాలయాపన చేసి కాంట్రాక్టర్లను మార్చి కమీషన్లు దండుకుంటున్నారు. ఆఖరికి బహుళార్థక సాధక ప్రాజెక్టును సైతం ప్రశ్నార్థకం చేశారు. 15 నెలల పాటు పనులు చేయకపోవడంతో డయాఫ్రంవాల్ దెబ్బతిందని సాక్షాత్తూ నీతి ఆయోగ్ నియమించిన ఐఐటీ హైదరాబాద్ స్పష్టం చేసింది. అదే 2019లో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చివుంటే ఈ పాటికి పోలవరంతోపాటు మిగిలిన 40 ప్రాజెక్టులు పూర్తి చేయడంతో రాష్ట్రం సశ్యశ్యామలమై ఉండేది. రాయలసీమ రత్నాల సీమగా మారి సిరులు పండేవి. కానీ నేడు రాయలసీమ మళ్లీ రాళ్ల సీమగా మారడంతో మునుపెన్నడూ లేని వలసలు పెరిగాయి. నిరుద్యోగులు సైతం ఉద్యోగాలు లేకపోవడంతో రైతు కూలీలతో పాటు వలసలకు వెళుతున్నారు. రాయలసీమను ఏటికేడు అభివృద్ధి పథంలో నడిపించాల్సిన జగన్ అథోగతి పాలు చేశారు. అందుకే జగన్ ఓడిపోయే మొట్టమొదటి సీటు రాయలసీమ నుంచే ప్రారంభం అవ్వక తప్పదు. ఆయనకు రాజకీయ సమాధి కట్టేందుకు ప్రజలందరూ సిద్ధం.

—అజీజ్

## కుక్క కాటు... చెప్పు దెబ్బ

### నీలివార్త

**"నాకు టీవీ లేదు.. దత్తపుత్రుడు లేడు.. నేను ఒంటరిని.. క్రింద మీరు.. పైన దేవుడు నాకున్నారు... చంద్రబాబుకు దత్తపుత్రుడు, రామోజీ, రాధాకృష్ణ, బిఆర్‌నాయుడు ఉన్నారు" - జగన్ అరిగిపోయిన రికార్డు**

### నిప్పులాంటి నిజం

*చిన్నాన్న హత్య విషయంలో నారాసుర రక్త చరిత్ర అని, కోడికత్తితో హత్యాప్రయత్నం చేశారని... అనాడు అబద్ధాలతో సానుభూతి డ్రామాలాడి అధికారానికి వచ్చి రాష్ట్రాన్ని నిలువుదోపిడీ చేశాడు.*



- తిరిగి దోపిడీ చేయడానికి ఒంటరినంటూ కపటనాటకం ఆడుతున్నాడు.
- జగన్ చుట్టూ దోపిడీలో ఆరితేరిన 18 అక్షోహిణుల కాలకేయులున్నారు.
- ట్రక్కుల కొలది 6 లక్షల కోట్ల దోపిడీ నోట్ల కట్టలున్నాయి.
- వందల లారీల నాసిరకం మద్యం బాటిలున్నాయి.
- దొంగ ఓట్లలో శిక్షణ పొందిన కళంకిత అధికార ముఠా ఉన్నది.
- రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్, రౌడీ గుంపంతా జగన్ చుట్టూ ఉన్నది.
- పొరుగు రాష్ట్రాల దత్తత తండ్రులు జగన్‌కున్నారు.
- సాక్షి మీడియా జగన్‌దేనని స్వంత చెల్లి షర్మిల కుండబద్దలు కొట్టింది
- దోపిడీ డబ్బుతో అధిక సర్క్యులేషన్ ఉన్న నీలి మీడియాలో స్పేస్, బులిటెన్లు కొనేశారు.
- సోషల్ మీడియా కాలకేయుల గుంపు ఉన్నదని డాక్టర్ సునీత స్పష్టం చేసింది. ఈ కాలకేయుల గుంపుతో ఎదుటివారి శీలహననం చేస్తున్నారు..చివరకు తల్లి, చెల్లిని కూడా..
- వేలకోట్ల ప్రభుత్వ ధనంతో యాడ్స్ ద్వారా అబద్ధాల కాలుష్యం వెదజల్లుతున్నారు.
- ఇలా జగన్‌రెడ్డి చుట్టూ ఉన్న 18 అక్షోహిణుల కాలకేయసేన చంద్రన్న 6 అక్షోహిణుల చేత మట్టి కరవక మానదు.
- జగన్‌రెడ్డి బాధితులంతా చంద్రన్న సైన్యమే
- జగన్ దోపిడీకి, దుర్మార్గానికి బలయ్యే ప్రజల పక్షాన నిలిచి పోరాడుతున్న రామోజీ, రాధాకృష్ణ, బిఆర్‌నాయుడు ధీరోదత్తులే..ప్రజాస్వామ్య ముద్దుబిడ్డలే...

## మాటకు మాట



**వచ్చే ఎన్నికల్లో జగనన్నకు ఓటేస్తే -మీకిక చంద్ర గ్రహణాలుండవు.**

*- దెందులూరు సభలో జగన్*



**కామన్ మ్యాన్:**

ఓయబ్బో.. ఎవరైనా వింటే నవ్విపోతారు. రాహుకేతువుల్ని మించి రాష్ట్రాన్నే మింగేశావ్. గ్రహణాల గురించి నువ్వు మాట్లాడటం మరీ వెటకారంగా ఉంది జగనూ. జలగలా -జనం రక్తం పీల్చేశావు. నియంతలా -వ్యవస్థల్నీ కూలదోశావ్. ఇదేంటని అడిగినోళ్లను జైళ్లకీడ్చావ్, అడ్డొచ్చినోళ్లను తప్పించేశావ్. వేనవేల గ్రహణాల పెట్టు నువ్వు. గురివింద గింజ నలుపెరగదన్నట్టు -నీ దరిద్రాన్ని ఎదుటివాళ్లకు ఆపాదించటం.. పెత్తందారు స్థాయికి తగదు. వేలెత్తి చూపేముందు నాలుగు వేళ్లు నీవైపేనని మర్చిపోకు జగనూ. పదవికోసం మరీ అంతగా దిగజారిపోకు.

చైతన్యరథం

# ప్రజల భద్రత పట్టని జగన్



- సొంత ఆస్తుల రక్షణపైనే శ్రద్ధ
- తహసీల్దార్ రమణయ్య హత్య రాష్ట్రంలో శాంతి భద్రతల దుస్థితికి అద్దం
- రాష్ట్రమంతా రాజారెడ్డి రాజ్యాంగం, పులివెందుల పంచాగం
- వైసీపీ నేతల అవినీతికి అడ్డుతగిలిన అధికారులపై వేధింపులు, దాడులు
- హెూంమంత్రి ఎవరో ఎమ్మెల్యేలకే తెలియదు
- మండిపడ్డ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

అమరావతి: సీఎం జగన్ రెడ్డికి తన ఆర్థిక భద్రతపై ఉన్న శ్రద్ధ రాష్ట్రంలోని శాంతి భద్రతలపై లేకపోవటం సిగ్గుచేటని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. విశాఖ నగర శివారు కొమ్మాదిలో తహశీల్దార్ రమణయ్య హత్య అత్యంత దుర్మార్గమన్నారు. ఈ ఘటన రాష్ట్రంలో దిగజారిన శాంతి భద్రతల పరిస్థితికి అద్దం పడుతోందని ధ్వజమెత్తారు. మండల మేజిస్ట్రేట్ నే ఇంట్లోకి వెళ్లి హత్య చేశారంటే రాష్ట్రంలో సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రశాంతతకు నిలయమైన ఉత్తరాంధ్రలో గతంలో ఎన్నడూ ఇలాంటి సంస్కృతి లేదని శనివారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. జగన్ రెడ్డి పాలనలో ప్రజల ఆస్తులకే కాదు, వారి ప్రాణాలకు కూడా రక్షణ లేకుండా పోయింది. ఎప్పుడు ఎక్కడ ఎవరిపై దాడులు జరుగుతాయో, ఎప్పుడు ఎవరు హత్యకు గురవుతారోనని ప్రజలు వణికిపోతున్నారు. రాష్ట్రంలో ఇంతటి ఘోరాలు, నేరాలు జరుగుతుంటే హెూంమంత్రి, పోలీసులు ఏం చేస్తున్నారు? అసలు హెూంమంత్రి ఎవరో వైసీపీ ఎమ్మెల్యేల్లో సగం మందికి తెలియదు. వైసీపీ వచ్చాక రాష్ట్రమంతా రాజారెడ్డి రాజ్యాంగం, పులివెందుల పంచాగం అమలవుతోంది. గత ఐదేళ్ల నుంచి విశాఖను భూకబ్జాలు, కమీషన్లు, సెటిల్ మెంట్లకు అడ్డాగా మార్చారు. ప్రజల ఆస్తుల విధ్వంసం.. ప్రజలు, అధికారులపై బెదిరింపులు, దౌర్జన్యాలు, దాడులు, హత్యలు, హత్యాయత్నాలు, శిరోముండనాలు వైసీపీ పాలనలో నిత్యకృత్యమయ్యాయి. చట్ట ప్రకారం పనిచేస్తూ వైసీపీ నేతల అవినీతి, అరాచకాలకు అడ్డుతగిలిన అధికారులపై వేధింపులు, కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. అవి పరాకాష్టకు చేరి తహసీల్దార్ రమణయ్యను హత్య చేశారు. గతంలో ప్రకాశం జిల్లా సంతనూతలపాడు ఎమ్మార్వో లక్ష్మీనారాయణరెడ్డిపై వైసీపీ నేత చెంచు రెడ్డి ఎమ్మార్వో ఆఫీసులోనే బహిరంగంగా దాడి చేశాడు. మంత్రుల నుంచి వాలంటీర్ల వరకు అధికారులపై దాడులు, బూతులతో విరుచుకుపడుతున్నారు. ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తన అవినీతికి సహకరించలేదన్న కారణంతో దళిత కలెక్టర్ గంధం చంద్రుడిపై దౌర్జన్యం చేయటమేకాక, బదిలీ చేయించాడు. గుడివాడలో భూకబ్జాను అడ్డుకున్న వీఆర్వోను జేసీబీతో తొక్కి చంపేందుకు స్థానిక వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నాని అనుచరులు యత్నించారు. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి ఒక సమావేశంలోనే శాప్ అధికారులనుద్దేశించి అహంకారపూరితంగా ఇష్టమొచ్చినట్టు మాట్లాడి వారిని అగౌరవపరిచారు. కార్ పార్కింగ్ విషయంలో పోలీసులను మాజీ మంత్రి పేర్నినాని బండబూతులు తిట్టాడు. ప్రకాశం జిల్లాలో విద్యుత్ ఉద్యోగిపై వైసీపీ నాయకులు బహిరంగంగా దాడి చేశారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సచివాలయ ఉద్యోగులపై వైసీపీ నాయకులు, వాలంటీర్ల దాడులు, దౌర్జన్యాలు లెక్కలేనన్ని. ప్రతిపక్షాలపై కేసులు పెట్టడం, ప్రతిపక్ష నేతలను వేధించడానికే పోలీసుల్ని జగన్ రెడ్డి ఉపయోగిస్తున్నారు తప్ప శాంతి భద్రతల రక్షణ కోసం కాదు. తహసీల్దార్ రమణయ్య హత్యపై వెంటనే విచారణ చేపట్టి దోషుల్ని శిక్షించాలి. ప్రభుత్వ అధికారులను అడుగడుగునా వేధిస్తున్న వైసీపీ సర్కార్ ను సాగనంపేందుకు అధికారులు, ప్రజలు సిద్ధంగా ఉన్నారని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# సైకో పాలనలో ఉద్యోగుల ప్రాణాలకు రక్షణ కరవు

- వైసీపీ నేతల అవినీతికి ఉద్యోగులు బలికావాలా?
- ఆత్మహత్యలొద్దు.. ఆత్మస్థైర్యంతో ఉండండి
- నరహంతక జగన్ పాలనని అంతమొందిద్దాం
- ఉద్యోగులకు టీడీపీ యువనేత లోకేష్ పిలుపు



అమరావతి: వైకాపా నేతల అవినీతి, అక్రమాలు, వేధింపులతో ప్రభుత్వ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోవడం విచారకరమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. వైకాపా అధికారంలోకి వచ్చిననాటి నుంచీ సాగిస్తున్న అవినీతి, అరాచక పాలనకి వందలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు బలయ్యారని, ఇవన్నీ జగన్ సర్కారు చేసిన హత్యలేనని లోకేష్ తీవ్ర ఆరోపణలు చేశారు. అధికారం కోసం సొంత బాబాయ్‌ని బలిచ్చిన జగన్ గ్యాంగ్ తమ దోపిడీకి సహకరించని ప్రభుత్వ ఉద్యోగులను అడ్డు తొలగించుకుంటున్నారని మండిపడ్డారు. వైకాపా నేతల అవినీతికి ప్రభుత్వ ఉద్యోగులు ఎందుకు బలి కావాలని ప్రశ్నించారు. జగన్ ఐదేళ్ల పాలనలో వందలాది మంది ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారని, ఈ వారంలో ముగ్గురు బలయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ ఫ్యాక్షన్ సైన్యాలను ఆత్మస్థైర్యంతో ఎదుర్కోండి, మీకు అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని నారా లోకేష్ భరోసా ఇచ్చారు.

విశాఖజిల్లాలో వైకాపా భూ అక్రమాలకు సహకరించలేదని వైకాపా నేతలే తహసీల్దార్ సనపల రమణయ్యని అత్యంత దారుణంగా చంపేయడం జగన్ పాలనలో ప్రభుత్వ అధికారుల ప్రాణాలకు రక్షణలేదని తేలిపోయింది. బాపట్ల జిల్లా చావలి గ్రామ ఆర్బీకేలో వ్యవసాయ సహాయకురాలిగా పనిచేస్తున్న బీ పూజిత ఆత్మహత్యకు కారణం వైకాపా నేతలు ఎరువులు ఎత్తికెళ్లిపోవడమే. బంగారు భవిష్యత్తు ఉన్న ఒక యువతిని బలిగొన్నది వైకాపా నాయకులే. విజయనగరం జిల్లా రాజాంలో పంచాయతీరాజ్ శాఖలో కాంట్రాక్ట్ బేసిక్ మీద పనిచేస్తున్న జేఈ వల్లూరు రామకృష్ణని మాయచేసి వైకాపా నేతలు సిమెంటు ఎత్తుకెళ్లారు. ఒకపక్క సిమెంటు లెక్క చెప్పమంటూ ఉన్నతాధికారులు ఒత్తిళ్లు, మరోపక్క దిక్కున్నచోట చెప్పుకోమని వైకాపా నేతల బెదిరింపులతో, దిక్కుతోచని రామకృష్ణ పంచాయతీరాజ్ కార్యాలయంలోనే ఉరివేసుకుని తనువు చాలించారు. ఇది వైకాపా నేతలు చేసిన హత్య కాదా? అని లోకేష్ ప్రశ్నించారు.

**ఇంకా రెండు నెలలే సమయం**

మాస్క్ అడిగిన దళిత డాక్టర్ సుధాకర్‌ని ఎలా వెంటాడి వేధించి చంపారో దేశమంతా చూసింది. డాక్టర్ అచ్చెన్న వంటి దళిత మేధావిని అంతమొందించిందీ జగన్ నరహంతక సర్కారే. ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ హక్కుల కోసం ఉద్యమించిన ఉపాధ్యాయులపై కక్ష కట్టి బోధనేతర పనులు అప్పగిస్తున్నారు. 13 యాప్‌లతో పని ఒత్తిడి పెంచి వందలాది టీచర్ల మరణాలకు కారణమైన జగన్ ఫ్యాక్షన్ సర్కారు అంతానికి ఇంకా 2 నెలలే సమయం ఉంది. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆత్మస్థైర్యంతో ఉండాలని... తప్పులు చేసిన వైకాపా నేతలు కాలరెగరేసుకుని తిరుగుతుంటే..ఏ తప్పూ చేయని మీరెందుకు ఆత్మహత్యలకు పాల్పడాలని ప్రభుత్వ ఉద్యోగులను లోకేష్ ప్రశ్నించారు. త్వరలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రభుత్వ ఉద్యోగులను వేధించిన వైకాపా నాయకుల్ని కఠినంగా శిక్షిస్తామని లోకేష్ స్పష్టం చేశారు.

## దేశం పట్ల అద్వానీ అంకితభావం ఎనలేనది

**భారత రత్న పురస్కారంపై చంద్రబాబు అభినందనలు**



అమరావతి: దేశ అత్యున్నత పౌరపుర స్కారం 'భారత రత్న'కు ఎంపికైన మాజీ ఉప ప్రధాని, బీజేపీ కురువృద్ధుడు ఎల్‌కే అద్వానీకి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలియజేశారు. దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న'కు ఎంపికైన ఎల్‌కే అద్వానీకి ఎక్స్ వేదికగా చంద్రబాబు భినందనలు తెలిపారు. దేశం పట్ల అద్వానీ అంకితభావం ఎనలేనిదన్నారు. దేశాభివృద్ధికి అద్వానీ ఆదర్శనీయమైన కృషి చేశారన్నారు. గొప్ప మేధావి, రాజనీతిజ్ఞుడు అయిన అద్వానీ దేశానికి అసాధారణమైన సేవలను అందించారని, ఆయనతో కలిసి పనిచేసే అవకాశం తనకు దక్కిందని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. ఆయన చూపించే ఆప్యాయత ప్రతిఒక్కరిపై చెరగని ముద్రవేస్తుందన్నారు. గతంలో అద్వానీతో దిగిన ఫొటోను చంద్రబాబు షేర్ చేశారు.

## అద్వానీకి భారతరత్న హర్షణీయం: అచ్చెన్నాయుడు

అమరావతి: భారతరత్న అవార్డు గ్రహీత బీజేపీ అగ్రనేత ఎల్‌కే అద్వానీకి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అభినందనలు తెలిపారు. అద్వానీ రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగారన్నారు. కష్టపడి నిబద్ధతతో పనిచేసిన వారికి ఎప్పటికైనా సరైన గౌరవం దక్కుతుందనేదానికి ఇదే ఉదాహరణ అన్నారు. అద్వానీ తన రాజకీయ రంగ ప్రవేశం నుంచి క్రియాశీల రాజకీయాల నుంచి వైదొలగేవరకు హుందాగా రాజకీయాలు చేశారు. కేంద్ర హెూంమంత్రిగా, దేశ ఉప ప్రధానిగా అద్వానీ దేశ ప్రజలకు అందించిన సేవలు ఎనలేవని. 2004 తరువాత ప్రతిపక్ష నాయకుడిగా పార్లమెంట్‌లో కీలక పాత్ర పోషించారని అచ్చెన్నాయుడు గుర్తు చేశారు.

**ఇంటికి వెళ్లి మరీ దాడి**

# తహసీల్దార్ దారుణ హత్య

మధురవాడ: విశాఖ నగర శివారు మధురవాడలోని కొమ్మాదిలో ఇంటి వద్దనే తహసీల్దార్ దారుణ హత్యకు గురయ్యారు. విశాఖ రూరల్ (చినగదిలి) తహసీల్దార్‌గా ఉన్న సనపల రమణయ్య ఎన్నికల నేపథ్యంలో ఇటీవల విజయనగరం జిల్లాలోని బొండపల్లికి బదిలీ అయ్యారు. కొమ్మాదిలోని చరణ్ క్యాజిల్ అపార్ట్‌మెంట్ ఐదో అంతస్తులో నివాసం

ఉండే ఆయన... శుక్రవారం బొండపల్లిలో బాధ్యతలు చేపట్టి ఇంటికి చేరుకున్నారు. రాత్రి 10 గంటల ప్రాంతంలో ఫోన్ రావడంతో కిందకు వచ్చి అపార్ట్‌మెంట్ గేట్ వద్ద ఓ వ్యక్తిని కలిసినట్లు సీసీటీవీ ఫుటేజ్‌లో నమోదైంది. ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో దుండగుడు ఇనుపరాడ్‌తో తహసీల్దార్‌పై ఒక్కసారిగా దాడి చేసి పరారయ్యాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే రమణయ్య కుప్పకూలిపోయారు. గమనించిన వాచ్‌మెన్ కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున 8 గంటల ప్రాంతంలో రమణయ్య మృతి చెందారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడి కోసం గాలిస్తున్నారు. హత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. మరోవైపు, తహసీల్దార్ హత్యతో రెవెన్యూ యంత్రాంగం ఉలిక్కిపడింది.

**అదుపులోకి నలుగురు అనుమానితులు...**

సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. డీసీపీ మణికంఠ ఆధ్వర్యంలో విచారణ కొనసాగుతోంది.

# యుద్ధానికి ముందే..
# ఓటమి ఒప్పుకున్న పిరికిపంద జగన్



- 2024 ఎన్నికల్లో వైసీపీ ఆల్ ఔట్
- ప్రజా వ్యతిరేక సునామీలో కొట్టుకుపోవడం ఖాయం
- తల్లిని, చెల్లిని తరిమేసినవాడు మహిళా పక్షపాతా?
- ఓటమి భయంతో అవాకులు, చెవాకులు
- మండిపడ్డ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

అమరావతి: ఓటమి భయంతో జగన్‌రెడ్డి అవాకులు, చెవాకులు పేలుతున్నాడని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడి రా...కదలిరా సభలకు వస్తున్న ప్రజాదరణ చూసి వైసీపీ ఫ్యాను రెక్కలు విరిగిపోతున్నాయని ఎద్దేవా చేశారు. ప్రజా వ్యతిరేక సునామీలో తాను కొట్టుకుపోవడం ఖాయమనే భయం జగన్ రెడ్డిలో కొట్టొచ్చినట్టు కనపడుతోందన్నారు. మారీచుడు యజ్ఞాన్ని భగ్నం చేసినట్టు రాష్ట్ర అభివృద్ధిని, ప్రజాసంక్షేమాన్ని ధ్వంసం చేసిన జగన్‌కు ఓటు అనే ఆయుధంతో ప్రజలు రాజకీయ సమాధి కట్టడం ఖాయమని స్పష్టం చేశారు. యుద్ధానికి ముందే ఓటమి ఒప్పుకున్న పిరికిపంద జగన్ రెడ్డి మాపై విమర్శలు చేయడమా అని మండిపడ్డారు.

రాష్ట్రాన్ని సర్వనాశనం దేసి మాపై నిందలా

దెందులూరు సభలో జగన్ చెప్పినవన్నీ అబద్ధాలేనన్నారు. 57 నెలల విధ్వంసకర పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి మాపై నిందలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధాల పునాదుల మీద జగన్ పాలన చేస్తున్నాడు. జగన్ అర్జునుడు కాదు.. భస్మాసురుడు. మూడు రాజధానుల పేరుతో ప్రజారాజధాని అమరావతిని చంపేశాడు. తల్లి, చెల్లిని తరిమేసిన జగన్ మహిళా పక్షపాతా అని అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు.

**మరోసారి నమ్మేందుకు జనం సిద్ధంగా లేరు**

తాడేపల్లి ప్యాలెస్ గేటు ముందు శాపనార్థాలు పెడుతున్న వైసీపీ ఎమ్మెల్యేలే జగన్ ఓటమికి సజీవ సాక్ష్యాలన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలను కలిసేందుకు కూడా ఇష్టపడని నువ్వు పెత్తందారుడు కాక మరేమిటని ప్రశ్నించారు. ఏది సంక్షేమం జగన్ రెడ్డీ.. ధరలు, పన్నులు, చార్జీల బాదుడుతో ప్రజల నడ్డి విరిచేయడమా? 2.30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తానని హామీ ఇచ్చి జాబ్ లెస్ క్యాలెండర్‌తో యువత భవితను ప్రశ్నార్థకం చేయడమా అని నిలదీశారు. పన్నులు, ఛార్జీల పెంపుతో ప్రతి కుటుంబపై రూ.8 లక్షల భారం వేశారన్నారు. ఒక అబద్ధాన్ని పదే పదే చెబుతూ అదే నిజమని ఇన్నాళ్లు నమ్మించిన జగన్ రెడ్డిని మరోసారి నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఆల్ ఔట్ అవ్వడం ఖాయమని ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు

# వైసీపీకి అభ్యర్థుల కరవు



**జగన్ రాష్ట్రం విడిచి పారిపోవటం ఖాయం**

- దేశంలోకెల్లా ధనవంతుడు కావాలన్నదే జగన్ దురాశ
- అందుకోసమే ఐదేళ్లుగా దోపిడీలు, దుర్మార్గాలు
- జగన్ దురహంకారంతో వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీల పక్కచూపులు
- మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ధ్వజం

అమరావతి: వచ్చే ఎన్నికల్లో వైసీపీ తరపున పోటీ చేసేందుకు అభ్యర్థులే దొరకరని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పార్టీ మూసేసి జగన్ రెడ్డి రాష్ట్రం విడిచి పారిపోవడం ఖాయమన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో గెలవడం కోసం జగన్ రెడ్డి అబద్ధాలు, మోసపు హామీలతో ఒక్క ఛాన్స్ అని ప్రజల్ని నమ్మించి, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక అప్పట్లో బ్రిటీష్ వారు దేశ సంపదను దోచుకున్నదాని కంటే దారుణంగా రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రజల ఆస్తులను, రాష్ట్ర సంపదను కలిపేసి మొత్తం తానే దోచుకోవాలన్న దురాశతో వెంపర్లాడుతున్నాడని దుయ్యబట్టారు. తన తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే దేశంలోకెల్లా గొప్ప ధనవంతుడిని కావాలని జగన్ రెడ్డి ఆశ పడేవాడని, ఆ కలను నిజం చేసుకోవడం కోసం ప్రజలు తనకిచ్చిన అధికారాన్ని సంపూర్ణంగా దుర్వినియోగం చేస్తున్నాడని కన్నా విమర్శించారు.

**దోపిడీయే లక్ష్యంగా దుర్మార్గపు పాలన**

వ్యాపారం పేరుతో భారతదేశంలోకి అడుగు పెట్టిన బ్రిటీష్ వారు, తర్వాత సొంత సైన్యం సమ కూర్చుకొని మొత్తం దేశాన్నే ఆక్రమించే స్థాయికి ఎదిగారు. అదే మాదిరిగా జగన్ రెడ్డి కూడా అవినీతి కేసుల్లో జైలుకెళ్లి వచ్చాక ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని కుట్రలు పన్నాడన్నారు. అందుకోసం అయన చేయని దుర్మార్గం లేదు. ప్రజలకు లెక్కలేనన్ని అబద్ధాలు చెప్పాడు. అనేక మోసపు హామీలిచ్చాడు. తల్లిని, సొంత చెల్లిని కూడా తన స్వార్థానికి వాడుకున్నాడు. చివరకు తండ్రి తర్వాత తండ్రి అయిన బాబాయ్ ను కూడా హతమార్చి, తాను అనుకున్నది సాధించాడు. బ్రిటీష్ వారు ఏవిధంగా అయితే భారతీయుల్ని హింసించి, ఈ దేశసంపదను కొల్లగొట్టారో, అదే విధంగా అధికారంలోకి రాగానే జగన్ రెడ్డి దోచుకోవటం మొదలుపెట్టాడు. వాటాలు ఇవ్వాల్సి వస్తుందని భావించి తల్లిని, చెల్లిని కూడా తరిమేసి, తన చుట్టూ ఎవరూ లేకుండా చేసుకొని మరీ రాష్ట్ర సంపదను కొల్లగొట్టడం ప్రారంభించాడు. నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో దోపిడీయే లక్ష్యంగా తన దుర్మార్గపు, విధ్వంస పాలన సాగిస్తున్నాడు. జగన్ రెడ్డి బాటలోనే ఆయన పార్టీనేతలు కూడా తమకున్న మార్గాల్లో ఎక్కడికక్కడ దొరికింది దోచుకోవడం ప్రారంభించారని కన్నా దుయ్యబట్టారు.

**జగన్‌ది దురహంకారం**

తన దోపిడీని, అవినీతిని, దుర్మార్గాలను ప్రశ్నిస్తున్నారన్న అక్కసుతోనే చివరకు ప్రధాన ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు సహా, అనేక మంది టీడీపీ నేతల్ని అక్రమ కేసుల్లో జైలుకు పంపాడు. ఆఖరికి ఇప్పుడు సొంతపార్టీ నేతలపై కూడా తన దురహంకారం ప్రదర్శిస్తూ, గెలవరని చెబుతూ స్థానాల మార్పిడి పేరుతో వారితో బంతాట ఆడుతున్నాడు. ఒక నియోజకవర్గంలో గెలవరని చెబుతున్న తన పార్టీ నేతలు, మరోచోట ఎలా గెలుస్తారో జగన్మోహన్ రెడ్డే చెప్పాలి. తన బొమ్మ చూపిస్తే ప్రజలు ఓటేస్తారు అనే అహంకారం ఇంకా జగన్ రెడ్డి బుర్రనుంచి తొలగినట్టు లేదు. 2019 నుంచి 2024 వచ్చేసరికి జగన్ రెడ్డి వెంట ఎవరూ లేకుండా పోయారు. ఆయన పార్టీ నుంచి వచ్చే ఎన్నికల్లో పోటీచేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదంటే దాన్ని బట్టే జగన్ రెడ్డి, అతని పార్టీ పరిస్థితి ఎంతగా దిగజారాయో అర్థం చేసుకోవచ్చునని కన్నా అన్నారు.

**జగన్ దారిలోనే ఎమ్మెల్యేలు**

అనంతపురం జిల్లాలో కర్ణాటక మద్యం విక్రయించే ఒక వైసీపీ నాయకుడు, ఒక సందర్భంలో మాట్లాడుతూ, 'మేం పెట్టిన డబ్బుతో ముఖ్యమంత్రి అయిన జగన్మోహన్ రెడ్డి మాకేమీ అందనీయకుండా, అంతా ఆయనే దోచుకుంటుంటే.. పెట్టుబడి పెట్టిన మేం కూడా బతకాలి కదా.. అందుకోసం ఏదో మార్గంలో మా డబ్బులు మేం రాబట్టుకోవాలి కదా' అని ఒక జర్నలిస్ట్ మిత్రుడితో తన మనసులో ఉన్నది చెప్పాడు. అ జర్నలిస్ట్ మిత్రుడు కొన్నేళ్ల క్రితం ఆ వైసీపీ నాయకుడి మాటల్ని నాతో చెప్పాడు. ఏది ఏమైనా ఆ నాయకుడి మాటలు నాలుగున్నరేళ్లగా సాగుతున్న జగన్ రెడ్డి దుర్మార్గపు, దోపిడీ పాలనకు అతికినట్టు సరిపోతాయి. అ నాయకుడు చెప్పిన దాన్ని బట్టి, జగన్ రెడ్డి సంపాదనే ధ్యేయంగా ఆఖరికి సొంత పార్టీ నేతల్ని కూడా కాదని మూర్ఖంగా తానే అంతా అన్నట్టు అహంకారంతో ముందుకెళ్తున్నాడు. జగన్ రెడ్డి చర్యలతో వచ్చే ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీచేయడానికి ఎవరూ ముందుకు రాని పరిస్థితి వస్తుంది. నాయకులు లేక, ప్రజల తిరుగుబాటుతో చివరకు ఏం చేయాలో తెలియక జగన్ రెడ్డి కూడా రాష్ట్రం నుంచి పారిపోతాడని కన్నా జోస్యం చెప్పారు.

# రంపచోడవరంలో పిల్ల సైకో అనంతబాబు రాక్షస పాలన

- బిక్కుబిక్కుమంటూ బతుకుతున్న గిరిజనులు
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు నరహరి వరప్రసాద్ విమర్శ

అమరావతి: వైసీపీ ప్రభుత్వంలో రంపచో డవరం ప్రాంతంలోని గిరిజనులు భయభ్రాంతులకు గురవు తూ, ఎమ్మెల్సీ అనంతబాబు నుంచి ఎప్పుడు, ఏ హాని ముంచుకొస్తుందోనని బిక్కు బిక్కుమంటూ బతుకులీడు స్తున్నా రని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు కొండారెడ్డి నరహరి వరప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులపై ఎమ్మెల్సీ అనంత బాబు చేస్తున్న అకృత్యాలను ఒక ప్రకటనలో నరహరి వరప్రసాద్ ఖండించారు. గిరిజన నాయకులను, గిరిజన ఎమ్మెల్యే లను బానిసలుగా చేసుకుని రాష్ట్రంలో సైకో జగన్మో హన్ రెడ్డి అండదండలతో అరాచకాలు సృష్టిస్తూ రంపచోడవరం పరిసర ప్రాంతాలలోని గిరిజను లపై అనంతబాబు అకృత్యాలకు పాల్పడు తున్నాడు.

2004-2005లో తప్పుడు ఎస్టీ కుల ధృవీ కరణ పత్రం పొంది రంపచోడవరంలో ఎంపీపీ గా, జెడ్పీటీసీగా చెలామణి అయ్యాడు. రంపచోడ వరంలోని అడ్డతీగల మండలం చేనిపాకల, పాపంపేట, గోముడోలు, రాజంపాలెం, సారం పేట, ఎల్లవరం గ్రామాలలోని 200 ఎకరాలు గిరిజన భూములను కబ్జా చేసి బినామీ పేర్లతో అక్రమంగా చేపలు చెరువులు తవ్వించి చేపల సాగు చేస్తూ కోట్లు దండుకుంటున్నాడు. 1/70 అటవీ హక్కుల చట్టం ఏజెన్సీ ప్రాంతంలో గిరిజ నేతరులు భూములు కలిగి ఉండకూడదని చాలా విస్పష్టంగా చెబుతోంది. కానీ, ఎమ్మెల్సీ అనంత బాబు చట్టాన్ని అతిక్రమించి రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ గిరిజన భూములను లాక్కొని అక్రమంగా కోట్లు సంపాదిస్తూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నాడు. ప్రభుత్వ వ్యవస్థలను మేనేజ్ చేస్తూ అధికారులను తన అనుయాయులుగా మార్చుకుని ఎదురు తిరిగిన వారిని అంతం చేయడానికి కూడా వెనుకాడ డటం లేదు. అధికారులు ఎదురు తిరిగితే వారిపై చేయిచేసుకో



వడం, ట్రాన్స్‌ఫర్ చేయించడం, సస్పెండ్ చేయించడం లాంటి బెదిరింపు చర్యల కు పాల్పడుతున్నాడు.

**అధికారం అండతో అక్రమాలు**

రంపచోడవరంలో అక్రమంగా గ్రానైట్, రెడ్ గ్రావెల్ తవ్వకాలు చేపట్టి అందులో సైకో జగన్ రెడ్డికి వాటా ఇస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నాడు. వ్యవస్థలను మేనేజ్ చేస్తూ అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమాలపర్వం కొనసాగిస్తున్నాడు. గంజాయి దందాతో అక్రమ సొమ్మును కూడగడు తూ రాష్ట్ర యువత భవితను నాశనం చేస్తున్నాడు. రాష్ట్రాన్ని గంజాయాంధ్ర ప్రదేశ్‌గా మార్చడం లో ఎమ్మెల్సీ అనంత బాబు పాత్ర ఎంతో ఉంది. గతంలో రంపచోడవరం ఎమ్మెల్యేగా పనిచేసిన వైసీపీ మహిళా ఎమ్మెల్యేను రుణగ్రస్తురాలుగా చేసుకొని ఆమెకు వస్తున్న గౌరవ వేతనాన్ని కూడా దోచేసిన దొంగ అనంతబాబు. అనంతబా బు ఆగడాలను ఎదుర్కోలేక నిస్సహాయతతో ఆ గిరిజన మహిళ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడిని ఆశ్రయించాల్సి వచ్చింది. సుబ్రహ్మణ్యం అనే దళిత యువకుడిని అనంత బాబు అతి దారుణంగా హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఘటన రాష్ట్రంలో సంచలనంగా మారింద న్నారు. పెద్ద సైకో జగన్మోహన్ రెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకుని అనంతబాబు అకృత్యాలకు పాల్పడుతూ గిరిజనుల బతుకులను ఛిద్రం చేస్తున్నాడు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు రెడ్‌డైరీలో పిల్ల సైకో అనంతబాబు పేరు రాసుకొని చట్టపరంగా శిక్షించాలని నరహరి వరప్రసాద్ కోరారు.

చైతన్యరథం

# ఆర్థిక ఉగ్రవాదులను కాపాడుతున్నదెవరు?

## హేమంత్ సోరేన్‌కు ఒక న్యాయం, జగన్‌రెడ్డికి ఒక న్యాయమా?



మన్నవ సుబ్బారావు

హేమంత్ సోరేన్‌కు ఒక న్యాయం, జగన్‌రెడ్డికి ఒక న్యాయమా? ప్రజాస్వామ్యానికి మూలసూత్రం చట్టం ముందు అందరూ సమానమే. కానీ చట్టం కొందరికి చుట్టంగా మారి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తోంది. జగన్‌రెడ్డి కేసులతో పోలిస్తే హేమంత్ సోరెన్ కేసులు చాలా చిన్నవి. అతని కేసుల్లో సరైన ఆధారాలు కూడా లేవు. జగన్‌రెడ్డి కేసుల్లో టన్నులకొద్ది ఆధారాలు ఉన్నాయి. సోరెన్ ను భూకుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో నిందితుడు కావడంతో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేయడం జరిగింది. ఎంతటివారైనా అవినీతికి పాల్పడినప్పుడు అరెస్ట్ చేసి తీరాల్సిందే. సోరెన్ కేవలం 8 ఎకరాలు కబ్జా చేశారనే ఆరోపణలు ఉన్నాయి. జగన్‌రెడ్డి వేలాది ఎకరాలు దోచుకున్నారు. ఇద్దరికీ పోలిక ఎక్కడ? కానీ జగన్‌రెడ్డిని మాత్రం సీబీఐ, కేంద్ర ప్రభుత్వం వెనకేసుకొస్తున్నాయి. న్యాయస్థానాల్లో సైతం జరుగుతున్న జాప్యాన్ని చూసి న్యాయ నిపుణులు ఆశ్చర్యపోతున్నారు.

### సీబీఐ తీరుపై అనేక అనుమానాలు

సీబీఐ కేసుల్లో విచారణ జరుగుతున్న తీరు ఆ సంస్థపై ప్రజల్లో అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. అవినీతిపరులు ఎంత శక్తివంతులైనప్పటికీ సీబీఐ అధికారులు ఏమాత్రం ఆలోచిం చకుండా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రధాని నరేంద్రమోడీ గతేడాది సీబీఐ డైమండ్ జూబ్లీ ఉత్సవాల సందర్భంగా ఉద్బోధించారు. అవినీతిపరులు ఎవరూ తప్పించు కోకూడదని, దేశం, చట్టం సీబీఐతో ఉంటాయని ఆయన భరోసా ఇచ్చారు. కానీ ఆచరణలో మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి. వేలకోట్ల ప్రజాధనం దోపిడీ చేసినా, హత్యలు చేసినా సీబీఐ ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తోంది? జగన్‌రెడ్డి లాంటి ఆర్థిక ఉగ్రవాదులపై సరైన చర్యలు తీసుకోకపోవడంతో ఆయన్ని ఆదర్శంగా తీసుకుని అనేక మంది కొత్తగా పుట్టుకు వస్తున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో మనీష్ సిసోడియా, మనీలాండరింగ్ కేసుల్లో సోరెన్ లపై ఈడీ, సీబీఐ స్పందించి వెంటనే అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. రేపోమాపో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను కూడా అరెస్ట్ చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నారనే వార్తలువెలువడుతున్నాయి.

### పదేళ్లుగా విచారణకు నోచుకోని జగన్ కేసులు

తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్‌రెడ్డి లక్ష కోట్లు అక్రమాస్తులు కూడబెట్టారని అభియోగాలు ఉన్నాయి. ఇందుకు సంబంధించి సీబీఐ 11, ఈడీ 6 ఛార్జిషీట్లు దాఖలు చేసింది. రూ.43వేల కోట్లు అవినీతి జరిగిందని సీబీఐ నిర్ధారించింది. ఇందుకు సంబంధించిన అన్ని ఆధారాలు సీబీఐ సేకరించింది. 2012లో జగన్‌రెడ్డిని ఏ-1గా, విజయసాయిరెడ్డిని ఏ-2గా తొలి ఛార్జిషీట్‌ను సీబీఐ దాఖలు చేసింది. వీటి ఆధారంగా 2016లో ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేసింది. దేశంలో అత్యంత అవినీతిపరుడిగా జగన్‌రెడ్డి రికార్డులకెక్కారు. న్యాయస్థానాలు, సీబీఐ సైతం ఇంత తక్కువ వ్యవధిలో ఇన్నివేల కోట్లు ఎలా సంపాదించారని ఆశ్చర్యం వ్యక్తం చేశాయి. ఇంతటి తీవ్రమైన ఆర్థిక నేరాల్లో ఆధారాలు ఉన్నప్పటికీ దశాబ్దకాలం దాటినప్పటికీ న్యాయస్థానాల్లో ఎందుకు విచారణకు నోచుకోవడం లేదు? పదేళ్లకుపైగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బెయిల్‌పై తిరుగుతున్నారు. దేశంలో ఎవరికీ లేనివిధంగా ఆయనకు మాత్రమే ఎందుకీ ఈ వెసులుబాటు కల్పించారు? ఈ వెసులుబాటు వెనుక మతలబేంటి? గతంలో ప్రతి శుక్రవారం క్రమం తప్పకుండా జగన్‌రెడ్డి కోర్టుకు హాజరయ్యేవారు. కానీ దానికి కూడా మినహాయింపు వచ్చింది.

### సోరెన్‌కు లేని వెసులుబాటు జగన్‌కు ఎందుకు?

దేశంలో ఇంతపెద్ద భారీ అవినీతి కుంభకోణం కేసును వాయిదాలపై వాయిదా వేస్తూ సాగదీస్తున్నారు. అయా కేసులలో ఇప్పటికీ ఎలాంటి పురోగతి కనిపించడం లేదు. కోర్టు ఆదేశాలను సైతం ధిక్కరిస్తూ సాకులు చెబుతూ తప్పించుకు తిరుగుతున్నా సీబీఐ, న్యాయస్థానాలు చోద్యం చూస్తున్నాయి. ప్రజాప్రతినిధుల కేసులో దర్యాప్తు జరుగుతున్న తీరును సుప్రీంకోర్టు గతేడాది తప్పుబట్టింది. ఆ కేసులను సత్వరమే విచారణ చేపట్టాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలను జారీచేసి రెండేళ్లు దాటింది. కానీ ఇంతవరకు విచారణ చేపట్టలేదు. జగన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రసన్నం చేసుకుంటూ తప్పించుకు తిరుగుతున్నాడనే అనుమానాలు బలంగా ప్రజల్లో వినిపిస్తున్నాయి. నిర్మలా సీతారామన్ కూడా నరేంద్రమోడీకి జగన్‌రెడ్డి అంటే పుత్రవాత్సల్యం ఉందని చెప్పడం ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. సోరెన్ జార్ఖండ్‌కు ముఖ్యమంత్రి. జగన్ ఏపీకి ముఖ్యమంత్రి. ఇద్దరూ ముఖ్యమంత్రి హోదాలోనే ఉన్నారు. సోరెన్‌కు లేని వెసులుబాట్లు ఇంత పెద్ద ఆర్థిక నేరస్థుడికి ఎందుకు ఇస్తున్నారు? మనీష్ సిసోడియా మాత్రం ఏడాదికి పైగా జైలులోనే మగ్గుతున్నారు. జగన్‌రెడ్డికి కనీసం కోర్టుకు కూడా హాజరుకావడం లేదు. బీజేపీతో మైత్రిబంధమే ఆర్థిక నేరగాళ్లను, హంతకులను కాపాడుతోంది.

### వివేకా హత్య కేసులో ఉదాసీనత దేనికి?

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తోంది? వైఎస్ అవినాష్ రెడ్డి ఆధారాలతో సహా దొరికిపోయారు. ఛార్జిషీట్‌లో పేరు ఉన్నప్పటికీ అతడిని సీబీఐ అరెస్ట్ చేయలేకపోయింది. దేశంలోనే సంచలనం సృష్టించిన హత్య కేసులో అవినాష్ రెడ్డికి సీబీఐ స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపించింది. శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని రాష్ట్ర పోలీసులు చెప్పడంతో హత్యకేసులో నిందితుడిని అరెస్ట్ చేయకుండా సీబీఐ వెనుదిరిగి నవ్వులపాలైంది. పార్లమెంట్ సభ్యుడిపైనే చర్యలు తీసుకోలేని సీబీఐ.. ఇక రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డిపై చర్యలు తీసుకునే సాహసం ఎందుకు చేస్తుంది? వైసీపీ రాజ్యసభ సభ్యుడి ఇంట్లో రూ.400 కోట్ల నగదుతో పాటు రూ.12 వందల కోట్ల అక్రమ లావాదేవీలు జరిగినట్లు ఈడీ, ఐన్ కంట్యాక్స్ ప్రకటించింది. ఈ కేసులో ఎలాంటి చర్యలు లేవు. అదేవిధంగా హెటిరో, అరబిందో ఫార్మా కంపెనీలపైనా ఈడీ, ఐటీ దాడులు జరిగాయి. ఆ కేసుల్లో కూడా పురోగతి లేదు. ప్రస్తుత టీటీడీ బోర్డు మెంబర్, అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డిని ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఈడీ అరెస్ట్ చేసింది. అనంతరం ఆయనకు పూర్తిస్థాయి బెయిల్ వచ్చింది.

### జగన్ క్విడ్ ప్రోకో నేరం కాదా?

వైఎస్ 2004లో ముఖ్యమంత్రి కాకముందు జగన్ రెడ్డి ప్రకటించిన ఆస్తులు రూ.2.12 కోట్లు. 2009 నాటి ఎన్నికల అఫిడెవిట్‌లో అవి కాస్తా రూ.77.40 కోట్లకు చేరాయి. ఐదేళ్లలో 40 రెట్లు ఆస్తులు ఏవిధంగా పెరిగాయి? క్విడ్ ప్రో కోకు పాల్పడి పెద్దపెద్ద పారిశ్రామికవేత్తలకు వివిధ రూపాల్లో రాయితీలు ఇచ్చారు. ఎకరం 50 లక్షల విలువైన భూములను రూ.50 వేలకు పందేరం వేశారు. ఇలా వేలాది ఎకరాలు తమకు నచ్చినవారికి పంచారు. ఇందుకు ప్రతిఫలంగా జగన్ రెడ్డి కంపెనీల్లోకి భారీగా పెట్టుబడులు వచ్చాయి. ఇబ్బడిముబ్బడిగా డబ్బు చేరడంతో హైదరాబాద్, బెంగళూరు, తాడేపల్లి, ఇడుపులపాయలో పెద్దపెద్దప్యాలెస్‌లు కట్టుకున్నారు. దేశంలోనే అత్యంత ధనిక సీఎంగా జగన్ రెడ్డి ఖ్యాతికెక్కారు.

### ఈడీ, సీబీఐ పావుగా మారితే ఎలా?

ఈడీ, సీబీఐ జగన్ వైపు కన్నెత్తి చూడటానికి కూడా భయపడుతున్నాయి. సోరెన్ అవినీతి కనిపించినప్పుడు జగన్ అవినీతి, అక్రమాలు ఎందుకు కనిపించడంలేదో ఈడీ సమాధానం చెప్పాలి. అత్యున్నత సంస్థలు ఉదాసీనంగా వ్యవహరించడం వల్ల అక్రమంగా సంపాదించడం జగన్మోహన్ రెడ్డి తన జన్మహక్కుగా భావిస్తున్నారు. రాజకీయ నేరస్థుల కబంధహస్తాల నుంచి రాష్ట్రాన్ని కాపాడాలి. 16 నెలలు జైలు జీవితం అనుభవించి, 10 ఏళ్లకు పైగా బెయిల్‌పై ఉండి పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి చరిత్రలోకి ఎక్కారు. ఇంతటి తీవ్రమైన ఆర్థిక నేరారోపణలు ఉన్న జగన్ రెడ్డి కేసులు 3041 సార్లు వాయిదా పడటం ఏమిటని న్యాయనిపుణులు విస్తుపోతున్నారు. కేసుల విచారణలో జాప్యం లేకుండా నిష్పక్షపాతంగా సీబీఐ దర్యాప్తు జరపాలి. ఎలాంటి ఒత్తిడులకు లొంగకుండా తన స్వయం ప్రతిపత్తిని కాపాడుకోవాలి. విచారణలో జాప్యం జరిగితే కేసులు నీరుగారే ప్రమాదం ఉంది. రాజకీయ చదరంగంలో ఈడీ, సీబీఐలు పావుగా మారితే ప్రజాస్వామ్య మనుగడ ఉండదు.

# దగా డీఎస్సీలతో నిరుద్యోగుల్ని దగా చేయలేవ్

- ఎన్నికల ముందు నోటిఫికేషన్ డ్రామాలు
- టీడీపీ పాలనలో పెట్టుబడులు.. జగన్ పాలనలో గంజాయి
- ప్రభుత్వ తీరుపై పరిటాల శ్రీరామ్ ఆగ్రహం



ధర్మవరం (చైతన్యరథం): దగా డీఎస్సీల పేరుతో రాష్ట్రంలో నిరుద్యోగుల్ని మరోసారి దగా చేయాలని సీఎం జగన్ చూస్తున్నారని.. ఆయన చర్యలను వారు నమ్మే పరిస్థితి లేదని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ఎన్నికల ముందు ప్రతి ఏటా మెగా డీఎస్సీ విడుదల చేస్తామని చెప్పిన జగన్.. ఈ నాలుగేళ్లు నిరుద్యోగుల్ని మోసం చేశారని విమర్శించారు. ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయని.. డీఎస్సీ పేరుతో మరో మోసానికి తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 21వేల టీచర్ పోస్టులు ఖాళీలు ఉంటే కేవలం 6,100తో మమ అనిపిస్తున్నారని. ఇది నిరుద్యోగులు, ప్రజలను మోసం చేయడం కాదా? అంటూ ప్రశ్నించారు. 2019 ఎన్నికల సమయంలో ప్రతి ఏటా మెగా డీఎస్సీ జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని మాట ఇచ్చిన జగన్ రెడ్డి పూర్తిగా మడమ తిప్పారన్నారు. ఎన్నికల ముందు 23వేల ఖాళీలు పూర్తి చేయడానికి మెగా డీఎస్సీ విడుదల చేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. దీనిపై నిరుద్యోగులు నాలుగేళ్లుగా పోరాడుతున్నా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో కంపెనీలను తీసుకొస్తున్న సమయంలో ఆరు నెలల ముందు కొబ్బరికాయ కొట్టి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించిన మీరు ఇప్పుడు రెండు నెలల ముందు మెగా డీఎస్సీ పేరుతో కేవలం 6100 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం మెగా మోసం కాదా అని నిలదీశారు. మరోవైపు జగన్ సీఎం అయినప్పటి నుంచి రాష్ట్రానికి పెట్టుబడలన్నవి కలగా మారాయన్నారు. ఈ పాలనలో ఉద్యోగాలు, పెట్టుబడులు కనిపించవు కానీ గంజాయి మాత్రం ఎక్కడ చూసినా దొరుకుతోందన్నారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడిన దాని మూలాలు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉండటం జగన్‌రెడ్డి అరాచక పాలనకు నిదర్శనం అని విమర్శించారు. రాజకీయ కక్ష సాధింపుల కోసం జగన్ ఖాకీలను ప్రైవేటు ఫ్యాక్షన్ సైన్యంగా వాడటంతో వారికీ నేరాలుఅలవాటైపోయాన్నారు. నిరుద్యోగ్ను మోసం చేస్తూ.. రాష్ట్రాన్ని గంజాయిప్రదేశ్ గా మార్చిన జగన్ కు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు.

# రాజకీయ సభ కోసం పరీక్షలు వాయిదా వేయడమా?

- మచిలీపట్నంలో విద్యార్థి సంఘాల ఆందోళన



మచిలీపట్నం (చైతన్యరథం): జగన్‌మోహన్‌రెడ్డి దెందులూరు సభకు కృష్ణా యూనివర్సిటీ వైపు నడిచే ఆర్టీసీ బస్సులను సభకు మళ్లించిన తీరును తీవ్రంగా ఖండిస్తూ మచిలీపట్టణం బస్‌స్టాండ్ వద్ద శనివారం కృష్ణా జిల్లా టీఎన్‌ఎస్‌ఎఫ్, తెలుగు యువత అనుబంధ విభాగాలు నిరసన చేపట్టాయి. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ... విద్యార్థులకు మేనమామగా ఉంటానని కల్లిబొల్లి మాటలు చెప్పే సీఎం నేడు వారి భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తున్నారాని, కృష్ణా యూనివర్సిటీ వెళ్ళవలసిన బస్సులను జగన్‌మోహన్‌రెడ్డి సభకు మళ్లించడం దారుణమన్నారు. సభ కోసం ఏకంగా ఇంటర్మీడియెట్ పరీక్షే వాయిదా వేయడంతో సుమారు 5లక్షల మంది విద్యార్థుల్లో ఆందోళన కలిగిస్తోందన్నారు. రాజకీయ సభ నిర్వహణకు పరీక్షలు వాయిదా వేయడం దుర్మార్గమన్నారు. ఎన్నికల సభ కోసం పబ్లిక్ పరీక్షలను వాయిదా వేస్తారా? అని నిలదీశారు. తన రాజకీయ లబ్ధికోసం సామాన్య ప్రజలను అష్టకష్టాలు పెడుతున్న జగన్‌కు బుద్ధి చెప్పేరోజు దగ్గరలోనే ఉందన్నారు. ఒక్కఛాన్స్ అయిపోయిందని వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

# చెవిలో క్యాలీఫ్లవర్ పూలు పెట్టొద్దు జగన్!

- డీఎస్సీ ప్రకటన మోసమంటూ తిరుపతిలో నిరుద్యోగుల వినూత్న నిరసన
- తెలుగుయువత ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఆందోళన
- క్యాలీఫ్లవర్‌లను చెవిలో పెట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
- 6,100 పోస్టులతో డీఎస్సీ అనే ప్లకార్డులను తగలబెట్టిన నిరుద్యోగులు
- ఓట్ల కోసమే నోటిఫికేషన్ ఇచ్చారంటూ ఆందోళన



తిరుపతి (చైతన్యరథం): గడిచిన ఐదేళ్లుగా నిరుద్యోగుల్ని నిండా ముంచేసిన జగన్ వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే డీఎస్సీ ప్రకటించారని, మా చెవిలో క్యాలీఫ్లవర్ పూలు పెట్టొద్దు జగన్ అంటూ తిరుపతిలో తెలుగుయువత ఆధ్వర్యంలో నిరుద్యోగులు చెవిలో క్యాలీఫ్లవర్‌లను చెవిలో పెట్టుకుని వినూత్న రీతిలో ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన 6,100 పోస్టులతో డీఎస్సీ ప్రకటన ప్లకార్డులను తగలబెట్టారు. ఈ సందర్భంగా తెలుగుయువత రాష్ట్రప్రధాన కార్యదర్శి రవినాయుడు మాట్లాడుతూ... మరికొద్ది రోజుల్లో సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మళ్లీ నిరుద్యోగులను మభ్యపెట్టే అందుకే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల అంటూ బూటకపు ప్రకటనలు చేయడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. తాను ముఖ్యమంత్రి అయితే డీఎస్సీ ప్రకటించి 25 వేల పోస్టులు భర్తీ చేస్తానని హామీ ఇచ్చిన జగన్... ఐదేళ్లుగా ఒక్క డీఎస్సీ కూడా చేపట్టకుండా నిరుద్యోగుల్ని మోసం చేశారని అన్నారు. ఎన్నికల ముందు.. పాదయాత్రలో, బహిరంగ సభల్లో, నిరుద్యోగులు కలిసినప్పుడల్లా, కనిపించినప్పుడల్లా వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి నిరుద్యోగులకు ఇచ్చిన హామీలివి. గద్దెనెక్కాక ఇందులో ఒక్కటంటే ఒక్కటీ నెరవేర్చలేదు. నెరవేర్చే దిశగా కార్యాచరణా లేదన్నారు. జగన్ మాటలు నమ్మి నిరుద్యోగులు నిండా మోసపోయారని... యువత జీవితాలతో ఆడుకుంటున్న జగన్‌కు సీఎంగా కొనసాగే అర్హత లేదని రవినాయుడు వ్యాఖ్యానించారు. చదువుకున్న యువతకు ఉద్యోగాలు, ఉపాధి లేకపోవడంతో అనేక మంది డ్రగ్స్, గంజాయికి అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, నిరుద్యోగ ఆత్మహత్యలన్నీ సర్కారీ హత్యలేనన్నారు.

తెలుగుయువత పార్లమెంట్ అధ్యక్షులు కృష్ణ యాదవ్, పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు హేమంత్ రాయల్ మాట్లాడుతూ... జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదిమూలపు సురేష్‌ను విద్యాశాఖ మంత్రి చేశారని, ఆయనేమో



రేపు ప్రకటిస్తా, ఎల్లుండి ప్రకటిస్తా అంటూ నిరుద్యోగులను మోసం చేయడమే కాకుండా రాష్ట్రంలో అసలు టీచర్ పోస్టులు ఖాళీగానే లేవంటూ ప్రకటన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. లిక్కర్ అమ్ముకునే వ్యక్తిని ముఖ్యమంత్రి జగన్ విద్యాశాఖ మంత్రిని చేశాడని... ఆయనకు సారాయి అమ్ముకోవడం తప్ప చదువు గురించి ఏం తెలుసని మండిపడ్డారు. ఇటువంటి చెత్త ముఖ్యమంత్రిని గతంలో భవిష్యత్తులో చూడబోమని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత 9,771 ప్రైమరీ స్కూల్స్‌ను విలీనం చేసి... విద్యా వ్యవస్థను సర్వనాశనం చేశారని పేద విద్యార్థులకు విద్యను దూరం చేయడం దుర్మార్గమన్నారు. ఎన్నికలక నెలరోజుల ముందు డీఎస్సీ నోటిఫికేషన్ పక్రటించడం ముమ్మాటానికి ఎన్నికల లబ్ధి కోసమేనన్నారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ముఖ్యమంత్రి జగన్‌ను గద్దె దించేందుకు యువత సిద్ధంగా ఉందన్నారు.

తెలుగు యువత అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్, రాష్ట్ర కార్యదర్శి ఆర్పీ శ్రీనివాసులు, పెరుమాళ్ మధుబాబు మాట్లాడుతూ... మాట తప్పను మడమ తిప్పను నేను రాజశేఖర్‌రెడ్డి బిడ్డను అని చెప్పుకోవడం తప్ప.. అతని నిజ జీవితంలో మాట తప్పడం మడమ తిప్పడమే అలవాటుగా మార్చుకున్నాడని మండిపడ్డారు. జగన్ పభుత్వానికి అంతిమ గడియలు మొదలయ్యాయని నిరుద్యోగులు రోడ్డు మీదకు వచ్చి ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్న జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చొని అక్రమ సంపపాదనపై దృష్టిపెడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం మూడు డీఎస్సీలు నిర్వహించి కొన్ని వేలమందికి టీచర్ పోస్టులు నియామకం చేపట్టిందన్నారు. ఈ ప్రభుత్వంలో ఒక్క పోస్టు కూడా చేపట్ట కపోవడంతో నిరుద్యోగులు మో సపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి తోట వాసు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కరణం సందీప్, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు కాదు... దిగిపోవడానికి సిద్ధం

- దోచుకున్న సొమ్ముతో ప్రచార సభలా?
- వైసీపీని ఓడించేందుకు ప్రజలు సిద్ధం
- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్.డి నజీర్



**విశాఖ (చైతన్యరథం):** ఎన్నికలకు సిద్ధమంటున్న సీఎం జగన్... మరో 60 రోజుల్లో దిగిపోవడానికి సిద్ధంగా ఉండాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్.డినజీర్ వ్యాఖ్యానించారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి ప్రజల్ని నట్టేట ముంచేశారని మండిపడ్డారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి వైసీపీ ఎంపీలు సాధించింది శూన్యమని, రైల్వే జోన్ భూముల కేటాయింపులో ప్రభుత్వ చిత్తశుద్ధి ఏపాటితో కేంద్ర రైల్వేశాఖ మంత్రి ప్రకటనతో బట్టబయలైందన్నారు. జోన్ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం కోరిన 53 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం ఐదేళ్లుగా కేటాయి ంచల కపోవడం జగన్ ప్రభుత్వ చేతగానితనం కాదా? అని ప్రశ్నించారు. ఐదేళ్లపాటు దోచుకున్న సొమ్ముతో 'సిద్ధం' అంటూ జగన్‌రెడ్డి ప్రచార సభలు నిర్వహిస్తున్నారు. వైసీపీని ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. వైసీపీ ప్రభు త్వాన్ని ఇంటికి పంపేందుకు రైతులు, యువత,మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఎన్నికలయ్యాక వైసీపీ జెండా పీకేయటం ఖాయం. రాష్ట్రాన్ని నాశనం చేసిన వైసీపీ ప్రజలకు అవసరమా? అని ప్రశ్నించారు. యుద్ధం ప్రారంభమైంది, దీనికి మేం సిద్ధం మీరు సిద్ధమా? అంటూ సవల్ చేశారు. వచ్చే కురుక్షేత్ర ధర్మ యుద్ధంలో గెలుపు టీడీపీ, జనసేనదేనని నజీర్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ చిన్న రెహమాన్, జఫరుల్లా, షేక్ రెహంతుల్లా, మహమ్మాఫ్ గౌస్, పొడుగు కుమార్, పోలరాజు, గరికిన ప్రతాప్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో అంతటా దగా

## గొట్టుముక్కల ధ్వజం



**తంబళ్లపల్లి (చైతన్యరథం):** జగన్‌రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుంచి అన్ని వ్యవస్థలను, ఉద్యోగులను, కార్మికులను దగా చేశాడని టీఎస్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘు రామరాజు వ్యాఖ్యానించారు. టెక్కలి నుంచి కుప్పం వరకు చం ద్రన్న కార్మిక చైతన్య బస్సు యాత్రలో భాగంగా శుక్రవారం రాత్రి తంబళ్లపల్లి నియోజకవర్గంలోని పుల్లగూర వారి పల్లెలో చేనేత కార్మికులను రైతు కూలీలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గొట్టుముక్కల రఘు రామరాజు మాట్లాడుతూ... ఈ సైకోరెడ్డి పాలనలో చేనేత కార్మికుల బతుకులు చితికి పోయాయి అన్నారు. నాడు చంద్రబాబు హయాంలో మన రాష్ట్రంలో పనులు కోసం కార్మికులు వలస వచ్చేవారని కానీ నేడు మన రాష్ట్ర కూలీలు కార్మికులు ఇతర ప్రాంతాలకు వలస పోవాల్సిన పరిస్థితి దాపరించిందన్నారు. కార్మికుల ద్రోహిగా ఈ సైకోరెడ్డి చరిత్రలో నిలిచిపోతారని ఇకనైనా కార్మికులందరూ మేల్కొని చంద్రబాబుని గెలిపించుకోవాలని రఘురామరాజు పిలుపునిచ్చారు. బాబు ష్యూరిటీ కార్మికుల భవిష్యత్తు గ్యారంటీ, అహంకారిపోవాలి... ఆత్మగౌరవం రావాలి అంటూ నినాదాలు చేశారు.

# టీడీపీ పరిశ్రమలు తెస్తే.. వైసీపీ గంజాయి తెచ్చింది

- రాష్ట్రంలో దోపిడీకి గురవుతున్న వనరులు
- పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ మండిపాటు



**వినుకొండ (చైతన్యరథం):** టీడీపీ పాలనలో చంద్రబాబు రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి పాటుపడ్డారని, నేడు జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని గంజాయి వనంగా మార్చేశారని, యువతను నాశనం చేస్తున్నారని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... సంక్షేమం పేరుతో జగన్‌రెడ్డి ఒక చేత్తో రూపాయి ఇస్తూ మరో చేత్తో వంద రూపాయలు దోచుకుంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాక్షేమం పాటించాల్సిన జగన్‌రెడ్డి ఆర్థిక ఉగ్రవాదిగా మారి రాష్ట్రంలో ఉన్న వనరులన్నీ దోచుకుంటూ అరాచక పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుకున్న దాని మూలాలు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉండటం ఇందుకు నిదర్శనమన్నారు. వైసీపీ నేతల కలిసన్నుల్లో గంజాయి డ్రగ్స్ విచ్చలవిడిగా జరుగుతుందని, జగన్‌రెడ్డి గంజాయి మత్తులో పడి యువత జీవితాలు నాశనం అవుతున్నాయని అన్నారు. అధికారపార్టీ నాయకులు చేసే గంజాయి స్మగ్లింగ్‌లో కొందరు పోలీసులు కూడా భాగస్వామ్యం కావడం దారుణమన్నారు. గంజాయి మాఫియాకి ఏపీ సర్కార్ పెద్దల అండదండలు ఉన్నాయని తెలిపిన పోలీసులు స్మగ్లర్లకు అనుకూలంగా మారడం దుర్మార్గమన్నారు. 22 కిలోల గంజాయితో కాకినాడ ఏపీ ఎస్పీ మూడవ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ హైదరాబాద్ పోలీసులకు పట్టు పడటం పోలీసుల స్మగ్లింగ్ పాల్పడుతున్నానటానికి నిదర్శనం అన్నారు. రాజకీయ కక్ష సాధింపు కోసం జగన్‌రెడ్డి కాకీలను ప్రైవేటు సైన్యంగా వాడుకోవడం అలవాటుగా మారిందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతను కాపాడాల్సిన పోలీసులే స్మగ్లింగ్ వ్యాపారాలకు తొత్తులుగా మారడం ఏమిటి అని ప్రశ్నించారు. రాష్ట్రంలో గంజాయి స్మగ్లింగ్ డబ్బు మొత్తం తాడేపల్లిప్యాలెస్‌కు తరలిపోతుందని అన్నారు. నాడు టీడీపీ పాలనలో రాష్ట్రం పెట్టుబడుల్లో ప్రథమ స్థానంలో నిలిస్తే నేడు జగన్‌రెడ్డి పాలనలో గంజాయి స్మగ్లింగ్‌లో రాష్ట్రం ముందు వరుసలో నిలవడం సిగ్గుచేటన్నారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ పని అయిపోయిందని వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. టీడీపీ హయాంలో యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పనతో పాటు గంజాయి, డ్రగ్స్‌ను రాష్ట్రంలో లేకుండా రూపుమాపుతామని జీవీ స్పష్టం చేశారు.

# రాష్ట్రానికి గంజాయి శాపం జగన్ పాపమే

◆ మండిపడ్డ మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



**చిలకలూరిపేట (చైతన్యరథం):** రాష్ట్ర భవిష్యత్‌ను చీకటిచేస్తోన్న గంజాయి శాపం ముఖ్యమంత్రి జగన్ పాపమే అన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. నాడు చంద్రబాబు పెట్టుబడులకు కేంద్రంగా తీర్చిదిద్దిన రాష్ట్రాన్ని అయిదేళ్లలో జగన్ గంజాయికి కేరాఫ్ అడ్రస్‌గా, గంజాయిలో దేశంలోనే నెంబర్-1గా చేశారని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా దాని మూలాలు ఆంధ్రప్రదేశ్‌తోనే ముడిపడి ఉండడం ఒకెత్తయితే, ఇప్పుడు పోలీసులే పక్క రాష్ట్రాల్లో గంజాయి అమ్ముతూ పట్టుబడడం కంటే రాష్ట్ర పతనావస్థకు నిదర్శనమేం కావాలని ప్రశ్నించారు. అయితే అందరు... పట్టుబడున్న గంజాయి ముఠాల్ని చూస్తున్నారని, వారి వెనకున్న సూత్రధారులు ఎవరో కూడా ఇప్పుడు ప్రజలకు తెలియాల్సిన సమయం వచ్చిందన్నారు ప్రత్తిపాటి. రాష్ట్రంలో ఈ గంజాయి ముఠాల కార్యకలాపాలన్నీ ముమ్మాటికి జే గ్యాంగ్ కనుసన్నల్లో జరుగుతున్నాయని మండిపడ్డారు. ఒకవైపు గంజాయిమత్తులో యువత చిత్తవుతున్నారు, వారి జీవితాలు బలైపోతున్నాయి. మరోవైపు దేశవ్యాప్తంగా రాష్ట్రం తలదించుకోవాల్సి వస్తోన్న అధికార పార్టీ ధనదాహంతో ఈ సమస్యకు ఒక అంతుదరీ అన్నది లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రత్తిపాటి. గంజాయి ముఠాలకు ప్రభుత్వ అండదండలున్నాయి అని తెలిసే పోలీసుకు కూడా స్మగ్లర్ల అవతారం ఎత్తారని సామాన్యప్రజల్లో కూడా చర్చ జరుగుతోందని తెలిపారు. ఉద్యోగాలు ఇవ్వలేని, పరిశ్రమలు, పెట్టుబడులు తేలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో జగన్ రాష్ట్రాన్ని ఇలా గంజాయి, మత్తుపదార్థాలకు అడ్డాగా మార్చారని ఆందోళన వ్యక్తం చేశారు. యడ్లపాడు మండలం లింగారావుపాలెం, వంకాయలపాడులో తెదేపా, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలతో ప్రత్తిపాటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు మేనమామగా ఉంటానంటూ కంసమామలా మారిన జగన్ వారి ఇంటర్ పరీక్షలను కూడా సకాలంలో నిర్వహించలేని దుస్థితికి చేరాడని ధ్వజమెత్తారు. కేవల తన సభల ప్రచారం కోసం, జనసమీకరణకు బస్సుల కోసం వారి పరీక్షల్నే వాయిదా వేసిన ఇలాంటి సైకోను రాష్ట్రంలో ఎప్పుడూ చూడలేదన్నారు ప్రత్తిపాటి. విద్యావ్యవస్థను కూడా తన స్వార్థ రాజకీయాల కు బలిపెట్టడం శోచనీయమని, ఇక డీఎస్సీ అభ్యర్థులకైతే జగన్ మోసాలకు కన్నీళ్లే మిగిలాయని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే జగన్ తన నోటితోనే 23వేల పోస్టులతో మెగా డీఎస్సీ అని ఇప్పుడు ఎన్నికలకు రెండు నెలల ముందు కేవలం 6100 పోస్టులతో డీఎస్సీకి సిద్ధం కావడం నయవంచన, దగా కాక మరేంటన్నారు. ఒకవైపు పార్లమెంట్ సాక్షిగా రాష్ట్రంలో 50వేలకు పైగా టీచర్ పోస్టులు ఖాళీ ఉన్నాయని వెల్లడిస్తే 6వేల పోస్టులో డీఎస్సీ ఎలా ఇస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్, తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి జైలుకెళ్లడానికి సిద్ధమా?

## - మొహమ్మద్ నసీర్



గుంటూరు (చైతన్యరథం): బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం 51వ డివిజన్ శారదా కాలనీలో నియోజకవర్గ టీడీపీ నేత మొహమ్మద్ నసీర్ శనివారం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ... తన తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని వేలకోట్లు దోచుకున్న జగన్‌రెడ్డి 32 ఈడీ కేసులు ఉన్నా... మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారని అన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సృష్టిస్తూ దోచుకో దాచుకో అనే పద్ధతిని అవలంబిస్తూ రాష్ట్ర అభివృద్ధిని నాశనం చేశారని మండిపడ్డారు. దోచుకున్న సొమ్ముతో సిద్ధం అంటూ పోస్టర్లు, హోర్డింగులు వేస్తూ మరోసారి ప్రజల్ని మోసం చేయడానికి వస్తున్నారని అన్నారు. ఏం మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతాడని... జగన్‌రెడ్డి దేనికి సిద్ధంగా ఉన్నాడో సమాధానం చెప్పాలని అన్నారు. అభివృద్ధి లేకుండా చేయడానికి సిద్ధమా? రాజధాని లేని రాష్ట్రంగా చేయడానికి సిద్ధమా? ప్రజలను దోపిడీ చేయడానికి మళ్లీ సిద్ధమా? లేక చంచల్‌గూడా జైలుకి వెళ్లడానికి మళ్లీ జగన్ సిద్ధంగా ఉన్నాడా అని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధి యువత భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరం కలిసికట్టుగా పనిచేసి ఈ సైకో రెడ్డిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ముప్పవరపు భారతి, సమత, రాచకొండ లక్ష్మయ్య, మహంకాళీ నరసింహ, బాబురావు, నాయుడు మధు, బొంతల సాయి, షైక్ రఫీ, షరీఫ్, కొంపల్లి నాగరాజు, కొక బాలాజీ, సైదులు, రాజు, బలరాం, గండికోట బాబు, కోటపాటి ప్రభాకర్, పొదిలి రమేష్, ఉప్పుటూరు వెంకటేష్, గుడిపల్లి వాణి, శ్రీను నాయక్, జనసేన నాయకులు సంకరశెట్టి లక్ష్మయ్య, రాజుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేస్తున్న తోపుదుర్తి కుటుంబం

- ◆ అక్రమ కేసులు, దాడులతో హింసించారు
- ◆ జగన్ ప్రభుత్వంలో ఏ ఒక్క బీసీకీ న్యాయం జరగలేదు
- ◆ తెదేపాతోనే బీసీలకు రక్షణ ఉంటుంది.. రక్షణ చట్టం తెస్తుంది
- ◆ ఆత్మకూరు, రాప్తాడు జయహో బీసీ సభల్లో పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం): బీసీలను అడుగడుగునా మోసం చేస్తూ.. వారిపై దాడులు చేస్తున్న కుటుంబం.. రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కుటుంబం అని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ఆత్మకూరు, రాప్తాడు మండల కేంద్రాల్లో జయహో బీసీ సభలు అట్టహాసంగా సాగాయి. పార్లమెంట్ అధ్యక్షుడు రంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభలకు వందలాదిగా పార్టీ నాయకులు తరలివచ్చారు. ముందుగా ఉదయం ఆత్మకూరు మండల కేంద్రంలో మాజీ మంత్రి పరిటాల సునీతతో కలసి భారీ ర్యాలీ నిర్వహించారు. అలాగే మధ్యాహ్నం రాప్తాడులో కూడా భారీ స్థాయిలో పార్టీ శ్రేణులు, నాయకులు భారీ ద్విచక్రవాహనాల ర్యాలీ నిర్వహించారు....

**సొంత మండలంలో కూడా బీసీలకు న్యాయం చేయలేదు**

రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సొంత మండలంలో కూడా బీసీలకు న్యాయం చేయలేదని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరులో జయహో బీసీ సభలో ఆమె మాట్లాడుతూ బీసీల కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం అన్నారు. ఆ రోజు ఎన్టీఆర్.. ఈ రోజు చంద్రబాబు బీసీలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారని సునీత అన్నారు. బీసీ కార్పొరేషన్ల పేరుతో అన్ని కులాల వారికి రుణాలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే కుల వృత్తుల వారికి పని ముట్లు ఇచ్చి ఆదుకుందన్నారు. చేనేతలకు, మత్స్యకారులకు ప్రోత్సాహకాలు ఇచ్చామన్నారు. బీసీల్లో ప్రధానమైన కులమైన బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్ కు పంపామన్నారు. కానీ జగన్ ప్రభుత్వం వచ్చాక.. రాష్ట్రంలో ఏ ఒక్క బీసీకు కూడా న్యాయం జరగలేదన్నారు. పైగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి కనీసం వారు కూర్చునేందుకు కుర్చీలుకూడా ఇవ్వలేదన్నారు. కేవలం బీసీలకు న్యాయం చేస్తున్నామని చెప్పే జగన్ ప్రభుత్వంలో ఏ ఒక్క బీసీ బాగుపడింది లేదన్నారు. మరోవైపు ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక రాప్తాడు నియోజకవర్గంలో బీసీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. అనేక మందిపై దాడులు, కేసులు పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. చాలా మంది బీసీల భూములు లాకున్నారని ఆరోపించారు. తోపుదుర్తి సహకార డైరీ పేరుతో ఒక్కో మహిళ నుంచి 10వేలు ప్రకారం 10కోట్లు వసూళ్లు చేశారన్నారు. మరోవైపు మీ హయాంలో ఎంత మంది బీసీలకు ఇళ్లు కట్టించారో చెప్పాలన్నారు. ఎన్నికలకు ఇక ఎంతో సమయం లేదని.. వచ్చేది తెలుగుదేశం పార్టీనేనని.. ప్రతి ఒక్క బీసీకి మళ్లీ పూర్వ వైభవం వస్తుందని సునీత అన్నారు...

**ఇచ్చిన ప్రతిహామీ తప్పిన వ్యక్తి రాప్తాడు ఎమ్మెల్యే**

ఈ ఐదేళ్లలో ఇచ్చిన ఏ హామీని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి నెరవేర్చలేదని పరిటాల సునీత అన్నారు. రాప్తాడు జయహో బీసీ సభలో ఆమె మాట్లాడుతూ ఆ రోజు పరిటాల రవీంద్ర ఎంతో మంది బీసీలకు అండగా నిలబడ్డారన్నారు. చాలా మంది నాయకుల్ని జడ్పీ ఛైర్మన్లుగాను, జడ్పీటీసీలు, ఎంపీటీసీలుగా చేశారన్నారు. వారికి ఏ కష్టం వచ్చినా పరిటాల రవి ఉన్నారనే ధైర్యం ఉండేదన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి బీసీల పై దాడులు చేయడం, బెదిరించి ఆస్తులు, పొలాలు లాక్కోవడం వంటివి చేశారన్నారు. ఈ సందర్భంగా కనగానపల్లిలో ఒక బీసీ బోయ కులానికి చెందిన వ్యక్తిని అవమానించిన సంఘటనను సునీత ప్రస్తావించారు. ఆసరా పంపిణీ కోసం కనగానపల్లి మండలం చంద్రాచర్ల గ్రామానికి ఎమ్మెల్యే వెళ్లిన సమయంలో ఒక బోయ కులస్తుడు పలు అంశాలపై ఎమ్మెల్యేని ప్రశ్నించారన్నారు.

# యువతను దగా చేస్తున్న జగన్ : రామాంజనేయులు




ప్రత్తిపాడు (చైతన్యరథం): ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి దురుద్దేశ్యంతో మెగా డీఎస్సీ అంటూ నిరుద్యోగ యువతను దగా చేయడానికి మరో నాటకానికి తెరతీశారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్ బుర్ల రామాంజనేయులు వ్యాఖ్యానించారు. ఈమేరకు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గతంలో టీడీపీ హయాంలో చంద్రబాబు వేలాది డీఎస్సీ పోస్టులు భర్తీ చేస్తే... నేడు వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయ ఉద్యోగాలు కోతలుపెట్టి కేవలం 6,100 పోస్టులు ప్రకటించడం సిగ్గుమాలిన చర్య అని మండిపడ్డారు. టీడీపీ హయాంలో రాష్ట్రాన్ని పెట్టుబడులకు హబ్‌గా మార్చితే... జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని గంజాయికి హబ్‌గా మార్చారని మండిపడ్డారు. టీడీపీ హయాంలో ఏపీ పెట్టుబడుల్లో ప్రథమ స్థానంలో ఉంటే.. నేడు గంజాయి రవాణాలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా దాని మూలాలు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉండటం జగన్‌రెడ్డి అరాచక పాలనకు నిదర్శనమన్నారు. ఉద్యోగాలు, ఉపాధి కల్పించలేని జగన్‌రెడ్డి చేతగానితనంతో రాష్ట్రవ్యాప్తంగా 1745 మంది యువత బలవన్మరణాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.



చీరాల నియోజకవర్గం బుర్రవారిపాలెం పంచాయతీలోని పంపుల సంఘం షెడ్డు యానాదుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎం.ఎం కొండయ్య

# సొంత చెల్లెళ్లకే న్యాయం చేయలేని వ్యక్తి జగన్

- వైసీపీ కోసం రక్తాన్ని ధారపోసిన షర్మిల నేడు తోడేలుగా కన్పిస్తుందా?
- బహిరంగ సభల్లో సీఎం జగన్ హేయమైన వ్యాఖ్యలు
- మండిపడ్డ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షుడు బుచ్చిరాం ప్రసాద్



అమరావతి (చైతన్యరథం) రక్తం పంచుకుపుట్టిన సొంత చెల్లెళ్లకే న్యాయం చేయలేని జగన్... రాజకీయ సభల్లో మాత్రం రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మల కోసం నా రక్తాన్ని ధారపోస్తాను అంటూ గావు కేకలు పెట్టడం చూస్తుంటే మహిళాలోకం సిగ్గుతో తలదించు కుంటోందని టీడీపీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షుడు బుచ్చిరాం ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. రక్తం పంచుకుని పుట్టేది చెల్లి... రక్తం చిందించైనా కాపాడేవాడు అన్న... అలాంటి పవిత్రమైన బంధాన్ని తన రాజకీయలబ్ధి కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బలిపెడుతున్నాడని బుచ్చిరాం ప్రసాద్ మండిపడ్డారు. తోడబుట్టిన చెల్లి తోడేలు మాదిరి తనపై దాడి చేస్తుందంటూ సోదరి షర్మిలపై సీఎం జగన్ ఏకంగా బహిరంగ సభల్లో మాటలదాడికి దిగడం అతనిలోని సైకోయిజాన్ని బయటపెట్టిందన్నారు. షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం, తన తండ్రి హత్య కేసులో మరో చెల్లెలు సునీత హైకోర్టు నుంచి సుప్రీం కోర్టు తలుపులు తట్టడాన్ని జీర్ణించుకోలేని జగన్... వారిని తోడేళ్లతో పోల్చడమే కాకుండా తన పార్టీ నేతలతో అసభ్య పదజాలంతో తిట్టిస్తూ శునకానందం పొందుతున్నారని ధ్వజమెత్తారు. జగన్ జైలుకు వెళ్లిన సమయంలో వైసీపీని బతికించడానికి తన రక్తాన్ని చెమటగా మార్చి పార్టీని బతికించిన షర్మిలపై వైసీపీ పేటీఎమ్ బ్యాచ్ చేస్తున్న విషప్రచారాన్ని తిప్పికొట్టాల్సిన అన్నే... రాజకీయ లబ్ధి కోసం హేయమైన వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమన్నారు. వైసీపీ కాలకేయల నుంచి తమకు రక్షణ కల్పించాలని జగన్ సోదరి పక్క రాష్ట్రంలోని పోలీసులకు ఫిర్యాదు చేయాల్సి వచ్చిందంటే ఇక రాష్ట్రంలో ఆడబిడ్డలకు రక్షణ ఉందా? అని ప్రశ్నించారు. తనకు జరిగిన అన్యాయ్యాన్ని ప్రశ్నించిన షర్మిలపై వైసీపీ సోషల్ మీడియాలో అసభ్యంగా కామెంట్లు పెడుతున్నా పట్టించుకోని జగన్... రాష్ట్రంలోని మహిళల కోసం తన రక్తాన్ని ధారపోసి కాపాడుకుంటానని చెప్పడం వింతగా ఉందన్నారు. తోడబుట్టిన అక్కను రక్షించుకునేందుకు రేపల్లెలో ఉప్పాల అమర్నాథ్ అనే పదోతరగతి పిల్లవాడికి ఉన్నపాటి పౌరుషం జగన్ రెడ్డిలో లేకపోవడం బాధాకరమన్నారు. షర్మిల కాంగ్రెస్‌లో చేరడంతో ఇన్నాళ్లు షర్మిలరెడ్డిగా ఉన్న ఆమె నేడు షర్మిల శాస్త్రి అయిపోయిందా? అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలోని మహిళల రక్షణ కోసం వారి బాగోగులు చూసుకోవడానికి మరో రెండు నెలల్లో చంద్రబాబునాయుడు ప్రభుత్వం రాబోతుందని, జగన్ తన తోడబుట్టిన చెల్లెళ్లకు న్యాయం చేసే విషయంలో చొరవ చూపిస్తే బాగుటుందని బుచ్చిరాం ప్రసాద్ హితవు పలికారు.

# విజయమే లక్ష్యంగా పోరాడుదాం

- బీసీల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం...
- రాయవరంలో జయహో బీసీ సదస్సులో ఎమ్మెల్యే వేగుళ్ళ



మండపేట (చైతన్యరథం): బీసీల ఓట్లతో గద్దెనెక్కిన జగన్మోహన్‌రెడ్డి బీసీలను అభివృద్ధి చేయకుండా వెన్నుపోటు పొడి చాడని శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బీసీలంతా వైకాపా ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి, టీడీపీ, జనసేన కూటమికి విజయం చేకూర్చాలన్నారు. రాయవరం మండలం, రాయవరం గ్రామంలో 3వ రోజు "బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారంటీ" కార్యక్ర "మంలో శనివారం టీడీపీ శ్రేణులతో కలసి క్లస్టర్ 7లో యూనిట్ 22లో ఇంటింటికీ పర్యటించి వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనను ప్రజలకు తెలియజేశారు. అనంతరం మండల బీసీ సెల్ అధ్యక్షులు పిల్లి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన "జయహో బీసీ" సదస్సు లో శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక బీసీలు తీవ్రంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. జనాభాలో సగానికి ఉన్న బీసీ వర్గాల ఓట్లను కొల్లగొట్టిన వైసీపీ ఎన్నికల అనంతరం వారికి నష్టం చేకూర్చిందన్నారు. చంద్రబాబు ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో 30 శాతానికి పైగా రిజర్వేషన్‌లు పొందిన బీసీ వర్గాలు జగన్‌రెడ్డి వచ్చాక 25 శాతానికి కుదించి అన్యాయం చేశారన్నారు. మరోసారి జగన్‌రెడ్డి కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు బీసీ వర్గాలకు చేయూతనందించారన్నారు. చేతి వృత్తులు చేసుకుని జీవించే వారికి పరికరాల యూనిట్లతో అభివృద్ధికి బాటలు వేశా రన్నారు. వైసీపీ పాలనలో 75 మంది బీసీ వర్గాలకు చెందిన వ్యక్తులపై దాడి చేసి ప్రాణాలు తీశారని ఆరోపించారు. వైసీపీకి చెందిన బీసీ ప్రజాప్రతినిధి ఒక్కరైనా బీసీల సంక్షేమానికి పాలపడ్డారా అని ప్రశ్నించారు. ప్రతీ బూత్‌లో వైసీపీ నాయకులు చేర్పిన దొంగ ఓట్లను గుర్తిం చాలన్నారు. వచ్చే ఎన్నికల్లో దొంగ దారిలో గెలిచేందుకు వైసీపీ నేతల ప్రతి కుట్రలనూ తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సోదరులు, తెలుగు దేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# రాష్ట్రంలో తెలుగుదేశం గాలి : మాజీమంత్రి కాలవ



రాయదుర్గం (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం గాలి బలంగా వీస్తోందని, చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలన్న ఆకాంక్ష అన్నివర్గాల వారిలో కనిపిస్తోందని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం ఆయన డీ.హిరెహాల్ మండలం, ఓబులాపురం గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఆగ్రామానికి చెందిన 150 కుటుంబాల వారు వైసిపి నుండి టిడిపిలోకి చేరారు. అనంతరం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. రాయదుర్గం నియోజకవర్గంలో మూడునెలల వ్యవధిలో దాదాపుగా అయిదువేల కుటుంబాలను కొత్తగా పార్టీలోకి చేర్చుకోవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఓబులాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీకి వార్ వన్ సైడ్ గా నడుస్తోందన్నారు. తాను ఏ గ్రామంలో పర్యటించినా ఉత్సాహంగా పార్టీలో చేరికలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడిని సి.ఎం.గా, రాయదుర్గంలో కాలవ శ్రీనివాసులును ఎమ్మెల్యేగా గెలిపించడానికి నియోజకవర్గ ప్రజలు ఉత్సాహంగా ఉన్నారన్నారు. బడుగు, బలహీన వర్గాల వారు తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తున్నారన్నారు. టిడిపి విజయంతోనే తమకు భవిష్యత్తు ఉంటుందని బిసిలు, దళితులు, మైనార్టీలు నమ్ముతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి దుష్టపాలనలో రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి నెట్టివేయబడిందన్నారు. రాష్ట్రాన్ని జగన్‌రెడ్డి నలుగురు రెడ్లకు రాసిచ్చాడని ఆరోపించారు. జగన్ రెడ్డి కుటుంబంలో చంద్రబాబు చిచ్చు పెడుతున్నారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. తల్లిని, చెల్లిని తరిమేసిన దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో టిడిపి - జనసెన కూటమి విజయాన్ని ఏ దుష్ట శక్తి ఆపలేదని హెచ్చరించారు. ప్రజాభిమానం మెండుగా ఉన్న టిడిపి - జనసేన కూటమి వచ్చే ఎన్నికల్లో 165 స్థానాలకు తగ్గకుండా విజయం సాధించడం ఖాయమని కాలవ శ్రీనివాసులు స్పష్టంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన అధ్యక్షుడు మంజునాథ, మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నాగల్లి రాజు, క్లస్టర్ ఇంచార్జ్ కాదలూరు మోహన్ రెడ్డి, ఎంపీటీసీలు గంగాధర, రామాంజనేయులు పాల్గొన్నారు.

# నువ్వు దేనికి సిద్ధం జగన్‌రెడ్డి?

## అన్ని రకాలుగా నిన్ను ఎదుర్కొనడానికి

## మేము సంసిద్ధం : జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట (చైతన్యరథం): స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ 95% మేనిఫెస్టో అమలు చేశానని గొప్పలు చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం ఈ ముఖ్యమంత్రి ఒక్క హామీ అయినా సంపూర్ణంగా అమలు చేశారా అని ప్రశ్నించారు. వీటన్నిటిపై రేపు ప్రజల్లో తిరుగుతూ వివరాలు తెలియజేస్తానని అన్నారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం జరిగిందని అపూర్వ ఆదరణ లభించిందని మరికొన్ని పథకాలతో తెలుగుదేశం జనసేన ఉమ్మడి మేనిఫెస్టో మరొకవారం రోజుల్లో రాబోతుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి కొన్ని వందల కోట్ల రూపాయలతో ఎక్కడబడితే అక్కడ సిద్ధం పోస్టర్లు పెట్టడం జరిగిందని దీనికి నువ్వు సిద్ధమని ప్రశ్నిస్తున్నాను అన్నారు. సంపూర్ణ మద్యని సేదం చేస్తానని మాయమాటలు చెప్పి మద్యం ద్వారా తాడేపల్లి ప్యాలస్‌కి ధన ప్రవాహం చేస్తున్నావని సిద్ధమా, నీకు ఎదురొస్తున్న అనేకమంది ప్రజాస్వామ్య వాదులను ఇబ్బందులు గురి చేస్తున్నందుకు సిద్ధమా, ప్రత్యేక హోదా



తెచ్చి నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలు ఇస్తానని మాయమాటలు మోసం చేసినందుకు సిద్ధమ అని అన్నారు. నువ్వు ఎన్ని రకాలుగా సిద్ధమైన నిన్ను ఎదుర్కొనేందుకు మేము సంసిద్ధంగా ఉన్నామని జ్యోతులనెహ్రూ అన్నారు. నువ్వు ఓట్ల అడిగే ముందు గత ఎన్నికల్లో సంపూర్ణ మద్య నిషేధం చేసి ఓట్లు అడుగుతానని అన్నావు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి ఓట్లు అడుగుతానని అన్నావు. ప్రత్యేక హోదా తీసుకొచ్చి ఓట్లు అడుగుతానని అన్నావు. అన్ని తీసుకు రాకుండా ఇప్పుడు ఓట్లు ఎలా అడుగుతావని నువ్వు ఓట్లు అడిగే ముందు క్షమాపణ చెప్పి ముక్కు నేలను రాసి ఓట్లు అడగాలని జ్యోతుల నెహ్రూ తీవ్రంగా హెచ్చరించారు.

# వైసీపీ మునిగిపోయే నావ : కేశినేని చిన్ని

తిరువూరు (చైతన్యరథం): తిరువూరులో వైసీపీకు షాక్ తగిలింది. తిరువూరు పట్టణం 2 వార్డులో వైసీపీ నుంచి100 మంది ముస్లిం, బీసీ కుటుంబాలు శనివారం నాడు టీడీపీలో చేరాయి. ఈ సందర్భంగా చిన్ని మీడియాతో మాట్లాడుతూ... పట్టణ 2వ వార్డులో సగం పైగా వైసీపీ ఖాళీ అయిందని చెప్పారు. రానున్న రోజుల్లో టీడీపీలోకి భారీగా చేరికలు ఉంటాయని అన్నారు. మొన్న కొంత మంది నేతలు పార్టీని వీడుతూ 60 శాతం టీడీపీ ఖాళీ అవుతుందని ప్రగల్భాలు పలికారని మండిపడ్డారు. వైసీపీ ఆత్మీయ సమావేశంలో 100 మంది కూడా లేక ఆ నేతలు ఏదోదో మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రానున్న రోజుల్లో వైసీపీ మొత్తం ఖాళీ అవుతుందన్నారు. తిరువూరు ఎమ్మెల్యే రక్షణ నిది కూడా ఏమై పోయారో ఇక్కడి ప్రజలకు తెలుసునని తెలిపారు. వైసీపీ మునిగి పోయే నావ, ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆ పార్టీ నుంచి బయటకు వస్తున్నారని చెప్పారు. రానున్న రెండు, మూడు రోజుల్లో చిత్ర విచిత్రాలు జరుగుతాయన్నారు. టీడీపీని వీడిన కొంత మంది మూడు లక్షల మెజార్టీతో గెలుస్తామని ఊహల్లో ఉన్నారని.. వారు ఇకపై ప్రజా జీవితంలో ఉండరని సెటైర్లు వేశారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమి విజయం ఖాయమని కేశినేని చిన్ని అన్నారు.



# బుమ్రా దెబ్బకు ఇంగ్లాండ్ బెంబేలు

- 6 వికెట్లు తీసి పర్యాటక జట్టు వెన్ను విరిచిన పేసర్
- ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 253 పరుగులకు ఆలౌట్
- భారత్‌కు 142 పరుగుల ఆధిక్యం
- రెండో ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా 28 పరుగులు
- క్రీజులో రోహిత్, యశస్వి

విశాఖపట్నం: ఇంగ్లాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో టీమ్ ఇండియా పేసర్ జస్ప్రీత్ బుమ్రా 6వికెట్లతో విజృంభించటం తో తొలి ఇన్నింగ్స్‌లో పర్యాటక జట్టు 253 పరుగులకే ఆలౌటైంది. ఈ క్రమంలో మొదటి ఇన్నింగ్స్‌లో భారత్‌కు 143 పరుగుల ఆధిక్యం లభించింది. రెండో రోజు ఆట ము గిసే సమయానికి భారత్.. వికెట్ నష్టపో కుండా 28పరుగులు చేసింది. రోహిత్ శర్మ (13 నాటౌట్), యశస్వి జైస్వాల్ (15 నాటౌట్) క్రీజులో ఉన్నారు. ప్రస్తుతం టీమ్ ఇండియా ఆధిక్యం 171 పరుగులు.

ఇంగ్లాండ్ ఈ మాత్రం స్కోరు చేయ గలిగి ందంటే దానికి కారణం ఇద్దరు.. ఓపెనర్ జాక్ క్రాలీ (76- 78 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్స్ లు) దనాధన్ ఇన్నింగ్స్ ఆడి అర్ధ శతకం బాదాడు. మిడిల్ ఆర్డర్ బ్యాటర్, కెప్టెన్ బెన్‌స్టోక్స్ (47- 54 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) కూడా దూకుడు ప్రదర్శించాడు. తొలుత కుదురుకున్నట్లు కనిపించిన బెన్ డకెట్ (21)ని కుల్‌దీప్ ఔట్ చేయగా.. దూకుడుగా ఆడుతున్న క్రాలీ.. అక్షర్ పటేల్ బౌలింగ్లో భారీ షాట్ ఆడబోయి శ్రేయస్ అయ్యర్ పట్టిన అద్భుతమైన క్యాచ్‌తో వెను దిరిగాడు. అనంతరం బుమ్రా తన వరుస ఓవర్లలో జో రూట్ (5), తొలి మ్యాచ్ సెంచ రీ హీరో ఓలీ పోప్ (23)ని పెవిలియన్‌కు పంపాడు. టీ విరామ సమయానికి ఇంగ్లాండ్ 155/4 స్కోరుతో నిలిచింది.

మూడో సెషన్ ప్రారంభమైన కొద్దిసేపటికి బుమ్రా బౌలింగ్లో బెయిర్‌స్టో (25).. స్లిప్‌లో శుభ్‌మన్ గిల్‌కు చిక్కాడు. కుల్‌దీప్ యాదవ్ స్వల్పవ్యవధిలో బెన్ ఫోక్స్ (6), రెహాన్ అహ్మద్ (6)లను అవుట్ చేశాడు. అర్ధ శతకం దిశగా సాగుతున్న స్టోక్స్ ని బుమ్రా క్లీన్‌బౌల్డ్ చేసి టెస్టుల్లో 150 వికెట్ల మైలురాయిని అదుకున్నాడు. చివరి రెండు వికెట్లు హార్ట్ (21), జేమ్స్ అండర్సన్ (6) కూడా బుమ్రాకే దక్కాయి. కుల్దీప్ యాదవ్ 3, అక్షర్ పటేల్ ఓ వికెట్ పడగొట్టారు. అంతకుముందు 336/6 స్కోరుతో రెండోరోజు ఆటను ప్రారంభించిన రోహిత్ సేన.. 396 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (209) డబుల్ సెంచరీ బాదాడు.

**అతి తక్కువ బంతుల్లో 150 టెస్టు వికెట్లు పడగొట్టిన భారత బౌలర్లు**

6781- జస్ప్రీత్ బుమ్రా
7661- ఉమేశ్ యాదవ్
7755- మహ్మద్ షమి
8378- కపిల్‌దేవ్
8380- రవిచంద్రన్ అశ్విన్



# యశస్వి తొలి డబుల్ సెంచరీ



భారత యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ ఫామ్ కొనసాగిస్తూ, విశాఖపట్నం వేదికగా ఇంగ్లాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో ద్విశతకం సాధించాడు. అతడి కెరీర్లో ఇదే తొలి డబుల్ సెంచరీ కావడం విశేషం. ఓవర్‌నైట్ స్కోరు 179 పరుగులతో ఇన్నింగ్సును కొనసాగించిన యశస్వి.. ప్రత్యర్థి బౌలర్లపై ఆధిపత్యం ప్రదర్శించాడు. భారీ షాట్లు కొడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. కేవలం 277 బంతుల్లోనే డబుల్ సెంచరీ మార్కును అందుకొన్నాడు. చివరికి 209 పరుగుల (290 బంతుల్లో) వ్యక్తిగత స్కోరు వద్ద అండర్సన్ బౌలింగ్లో భారీ షాటుకు యత్నించి ఔటయ్యాడు. ఇందులో 19 ఫోర్లు, 7 సిక్సులు ఉన్నాయి.

కెరీర్లో తొలి ద్విశతకం చేసిన యశస్వి అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. అతి పిన్న వయస్సులోనే ద్విశతకం చేసిన మూడో భారత బ్యాటర్‌గా నిలిచాడు.

వినోద్ కాంబ్లి (21 ఏళ్ల 35 రోజులు, 21 ఏళ్ల 55 రోజులు), సునీల్ గవాస్కర్ (21 ఏళ్ల 283 రోజులు) యశస్వి కంటే ముందున్నారు. జైస్వాల్ 22 ఏళ్ల 37 రోజుల వయసులో ఈ ఘనత సాధించాడు.

భారత్ నుంచి డబుల్ సెంచరీ చేసిన ఎడమచేతివాటం బ్యాటర్ల జాబితాలోనూ జైస్వాల్ చోటు సంపాదించాడు. సౌరభ్ గంగూలీ, వినోద్ కాంబ్లి, గౌతమ్ గంభీర్ తర్వాత నిలిచాడు.

అతి తక్కువ ఇన్నింగ్స్ ల్లోనే ద్విశతకం చేసిన ఆరో భారత బ్యాటర్ యశస్వినే. అతడు 10వ ఇన్నింగ్స్ డబుల్ సెంచరీ చేశాడు. కరుణ్ నాయర్ (3), వినోద్ కాంబ్లి (4), గవాస్కర్, మయాంక్ అగర్వాల్ (8), పుజారా (9) ముందున్నారు. గవాస్కర్, మయాంక్ తప్ప మిగతావారంతా ఇంగ్లాండ్‌పైనే డబుల్ సెంచరీ చేయడం విశేషం.

## భారత్ 'ఏ'కి ఆధిక్యం

అహ్మదాబాద్: ఇంగ్లాండ్ లయన్స్‌తో మూడో, చివరి అనధికార టెస్టులో భారత్ 'ఏ' జట్టు పైచేయి సాధించింది. లయన్స్‌ను తొలి ఇన్నింగ్స్‌లో 199 పరుగులకే ఆలౌట్ చేసిన భారత్ 'ఏ'..అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో రెండోరోజు ఆఖరికి 148/3 స్కోరు చేసింది. ప్రస్తుతం భారత్ 'ఏ' జట్టు 141 పరుగుల ఆధిక్యంలో ఉంది. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 98/1తో శుక్రవారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లాండ్ లయన్స్ మరో 101 రన్స్ చేసి మిగిలిన 9 వికెట్లు చేజార్చుకుంది. భారత్ 'ఏ' తొలి ఇన్నింగ్స్‌లో 192 రన్స్ చేసిన సంగతి తెలిసిందే.

# నేను బతికే ఉన్నా: పూనం పాండే

## చీప్ పబ్లిసిటీ ట్రిక్స్ అంటున్న నెటిజన్లు

యువ సినీ నటి, మోడల్ పూనమ్ పాండే గర్భాశయ క్యాన్సర్ తో చనిపోయినట్టు శుక్రవారం వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ వార్త సంచలనాన్ని రేపింది. చాలా మంది ఆమె మరణంపై అనుమానాలు కూడా వ్యక్తం చేశారు. ఆమె మరణ వార్తలు వచ్చిన ఒక రోజు తర్వాత పూనం పాండే శనివారం ఒక వీడియో ద్వారా అందరి ముందుకు వచ్చారు.

సర్వైకల్ క్యాన్సర్ కారణంగా తాను చనిపోలేదని పూనమ్ పాండే చెప్పారు. తాను బతికే ఉన్నానని తెలిపారు. గర్భాశయ క్యాన్సర్ కారణంగా ఎంతో మంది మహిళలు ప్రాణాలు కోల్పోతున్నారని... అందరికీ ఈ మహమ్మారిపై అవగాహన కల్పించాలనే ఆలోచనతోనే తాను చనిపోయినట్టు సోషల్ మీడియాలో ప్రచారం చేశామని చెప్పారు. తన మరణ వార్తతో బాధపడిన, ఇబ్బంది పడిన అందరికీ క్షమాపణలు చెపుతున్నానని అన్నారు.

పూనమ్ పాండే గర్భాశయ క్యాన్సర్ కారణంగా చనిపోయారంటూ ఆమె మేనేజర్ శుక్రవారం ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించారు. క్షణాల్లోనే ఈ వార్త వైరల్ అయింది. 32 ఏళ్ల చిన్న వయసులోనే ఆమె చనిపోవడంపై చాలా మంది ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఆమె స్వయంగా వివరణ ఇచ్చారు.

అయితే వివాదాలతోటే ఎక్కువగా వార్తల్లో వున్న నటి పూనమ్ పాండేపై నెటిజన్లు మండిపడుతున్నారు. సర్వైకల్ క్యాన్సర్ (గర్భాశయ కాన్సర్) తో పూనమ్ పాండే చనిపోయిందని వార్తలు రావటంతో ఆమె అంత పెద్ద పేరున్న నటి కాకపోయినా, కొంతమంది సెలెబ్రిటీలు ఆమె నిజంగానే చనిపోయిందని తమ సంతాపం తెలియచేసారు. కాగా ఆమె మళ్ళీ నేను బతికున్నాను అంటూ ఇంకో



పోస్ట్ పెట్టి, ఇదంతా సర్వైకల్ క్యాన్సర్ మీద ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి అని చెప్పటంతో ఆమె చేసిన పనికి నెటిజన్లు నుండి తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇదంతా ఒక చీప్ పబ్లిసిటీ అని నెటిజన్లు ఆమెని ట్రోల్ చేస్తున్నారు. సర్వైకల్ క్యాన్సర్ మీద అవగాహన పెంచడం మంచిదే కానీ, ఇలా చీప్ పబ్లిసిటీ తో మాత్రం కాదు అని అంటున్నారు. పూనమ్ పాండే జీవితంలో ఇది కూడా ఇంకో వివాదంగా మిగిలిపోనుంది అని అంటున్నారు. ఆమెకి ఇప్పుడు సినిమా ఛాన్సులు లేవు, పేరు కూడా రావటం లేదు, అందుకని మళ్ళీ వైరల్ కావటానికి ఇదొక్కటే మార్గం అని ఈ సర్వైకల్ క్యాన్సర్ ని ఎంచుకొని చనిపోయినట్టుగా నాటకం ఆడింది అని అంటున్నారు.

'సప్త సాగరాలు దాటి' డైరెక్టర్

# తదుపరి చిత్రం శివరాజ్‌కుమార్‌తో



దర్శకుడు హేమంత్ ఎమ్ రావు.. 'సప్త సాగరాలు దాటి' ఏ, బీ సిరీస్ సినిమాలతో మంచి విజయంతో పాటు విమర్శకుల ప్రశంసలను సైతం అందుకున్నారు. 2023లో కన్నడ నుంచి వచ్చిన ఈ సిరీస్ చిత్రాలు తెలుగులో సైతం మంచి విజయాన్ని అందుకున్నాయి. ఇక ఈ సినిమాల అనంతరం తన తదుపరి ప్రాజెక్ట్‌ను కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్‌తో చేయబోతున్నట్లు దర్శకుడు హేమంత్ ఎమ్ రావు ప్రకటించారు. ఇక ఈ సినిమా ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతున్నట్లుగా సమాచారం. వైశాక్ జె ఫిల్మ్స్ పతాకంపై వైశాక్ జె గౌడ ఈ సినిమాను నిర్మించనున్నారు.

'గోధిబన్న సాధారణ మైకట్టు, కవలుదారి, భీమసేన నలమహారాజు, సప్త సాగరాలు దాటి' వంటి విభిన్న జానర్ చిత్రాల తర్వాత హేమంత్ ఎమ్ రావు డైరెక్ట్ చేస్తున్న చిత్రం కావడంతో పాటు.. మొదటిసారి ఆయన యాక్షన్ సినిమా చేయనుండడంతో.. ఈ సినిమాపై అప్పుడే అంచనాలు మొదలయ్యాయి. ఇక ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడించనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. తాను నిర్మిస్తున్న మొదటి సినిమానే శివరాజ్ కుమార్ లాంటి స్టార్‌తో చేయడం సంతోషంగా ఉందని.. ఈ ప్రాజెక్ట్ తనపై భాధ్యతను పెంచిందని.. నిర్మాత వైశాక్ జె గౌడ తెలియజేశారు.

# ప్రభాస్ అంటే ఎంత ఇష్టమో 'రాజాసాబ్'లో చూస్తారు: మారుతి



ప్రభాస్ అంటే తనకెంతో ఇష్టమని దర్శకుడు మారుతి చెప్పారు. ఎంత ఇష్టమో రానున్న రాజా సాబ్ చిత్రంలో చూపిస్తానన్నారు. ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'రాజా సాబ్. సంక్రాంతి కానుకగా విడుదలైన దీని ఫస్ట్ లుక్ పోస్టర్ అభిమానులను అలరించింది. ఇక ఈ సినిమా ప్రకటించిన రోజు నుంచి దర్శకుడు సోషల్ మీడియాలో ఫ్యాన్స్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ఇస్తూ వారిలో ఉత్సాహం నింపుతున్నారు. తాజాగా 'ట్రూ లవర్' సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొన్న మారుతి.. ప్రభాస్ అంటే తనకు చాలా ఇష్టమని చెప్పారు.

'నేను ప్రభాస్‌కు ట్రూ లవర్ని. ప్రస్తుతం ఆయన ప్రేమని ఎంజాయ్ చేస్తున్నాను. ఆయనంటే నాకెంత ఇష్టమో 'రాజా సాబ్'లో చూస్తారన్నారు. ఇటీవల మరో ఇంటర్వ్యూలో ఆయన ఈ సినిమా విడుదల తేదీపై స్పందిస్తూ.. త్వరలోనే ప్రభాస్ నటించిన పెద్ద సినిమా విడుదల కానుంది. ఆ చిత్రం మంచి విజయం సాధించాలి. దాని తర్వాత 'రాజాసాబ్' అప్‌డేట్లు వస్తాయి. అందరూ కోరుకునే మంచి తేదీకే దీన్ని విడుదల చేస్తాం అన్నారు. 'రాజా సాబ్' విషయానికొస్తే.. గతేదాది ఈ చిత్రాన్ని ప్రారంభించారు. ( రొమాంటిక్ హారర్ కామెడీ నేపథ్యంలో ఇది రానుంది. ఇప్పటికే కొన్ని షెడ్యూళ్ల షూటింగ్ కూడా పూర్తయింది. ఇందులో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ కథానాయికలుగా నటిస్తున్నారని టాక్. ప్రస్తుతం ప్రభాస్ దీనితో పాటు 'కల్కి 2898 ఏడీ' లో నటిస్తున్నారు. నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తోన్న ఈ సైన్స్ ఫిక్షన్ చిత్రం వచ్చే మే 9న విడుదల కానుంది.

# శివసేన నేతపై బిజెపి ఎమ్మెల్యే కాల్పులు

### కావాలనే కాల్చానని అంగీకారం



ముంబై: తమకు మిత్రపక్షంగా ఉన్న శివసేన ఏక్‌నాథ్ షిండే గ్రూపుకు చెందిన నేతపై మహారాష్ట్ర బిజెపి ఎమ్మెల్యే గణపతి గైక్వాడ్ కాల్పులు జరిపారు. ఆత్మరక్షణలో భాగంగానే కాల్పులు జరిపానని, కాల్పులు జరిపినందుకు తనకు ఎటువంటి బాధా లేదని చెప్పారు. తన కొడుకుని పోలీస్ స్టేషన్‌లోనే పోలీసుల ముందే కొట్టారని ఆరోపించారు. అయితే కాల్పులు జరిపినందుకు ఎమ్మెల్యే గైక్వాడ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. భూవివాదానికి సంబంధించి శివసేన నేత మహేష్ గైక్వాడ్‌తో బిజెపి ఎమ్మెల్యే గణపతికి మాటా మాటా పెరిగి కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో మహేష్ గైక్వాడ్‌తోపాటు అతని అనుచరుడికి కూడా గాయాలయ్యాయి. కల్యాణ్‌నగర్ పార్లమెంటరీ స్థానం పరిధిలో ఉల్లాస్‌నగర్‌లో శుక్రవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. గణపతి గైక్వాడ్ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేపై కూడా విమర్శలు గుప్పించారు. మహారాష్ట్రను క్రిమినల్స్‌కు అడ్డాగా మారుస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర బాగుపడాలంటే షిండేను ముఖ్యమంత్రి పదవి నుండి తప్పించాలని ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ప్రధాని నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేశారు.

# బలపరీక్షలో పాల్గొనేందుకు హేమంత్ సోరెన్‌కు అనుమతి



రాంచీ: మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన హేమంత్ సోరెన్‌కు జార్ఖండ్ ప్రభుత్వ బలపరీక్షలో పాల్గొనేందుకు రాంచీలోని ప్రత్యేక కోర్టు అనుమతినిచ్చింది. ఈనెల ఐదో తేదీన బలపరీక్ష జరగనుంది. కొత్త ముఖ్యమంత్రిగా చంపయి సోరెన్ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడింది. అరెస్ట్ కారణంగా సీఎం పదవికి హేమంత్ సోరెన్ రాజీనామా చేశారు. అనంతరం జేఎంఎం ఉపాధ్యక్షుడు చంపాయ్ సోరెన్ సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు. పది రోజుల్లోగా సభలో బలం నిరూపించుకోవాలని గవర్నర్ ఆయన్ను ఆదేశించారు. ఈ నేపథ్యంలో చంపాయ్ సోరెన్ అసెంబ్లీలో బలం నిరూపించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. శుక్రవారం రాత్రి జార్ఖండ్ క్యాబినెట్ భేటీ అయ్యి ఈ నెల 5, 6 తేదీల్లో అసెంబ్లీ సెషన్ నిర్వహించాలని నిర్ణయించింది. ఫిబ్రవరి 5న అసెంబ్లీలో బలపరీక్ష జరుగుతుందని ఇవాళ ఉదయం అధికార పక్షం ప్రకటించింది. ఈ నేపథ్యంలో బలపరీక్షలో పాల్గొనేందుకు తనకు అనుమతి ఇవ్వాలని సోరెన్ కోర్టును కోరాడు. దాంతో కోర్టు అందుకు అనుమతించింది.

# కోటాలో హాస్టల్ సీజ్

కోటా: వివిధ పోటీ పరీక్షల కోచింగ్ సెంటర్లకు ప్రసిద్ధి చెందిన రాజస్థాన్‌లోని "కోటా'లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలు కలవరపెడుతున్నాయి. వీటిని నివారించేందుకు జిల్లా యంత్రాంగం జారీ చేసిన మార్గదర్శకాలను ఉల్లంఘించిన ఓ హాస్టల్‌ను అధికారులు శనివారం సీజ్ చేశారు. వారి వివరాల మేరకు.. నీట్‌కు సన్నద్ధమవుతున్న ఓ విద్యార్థి ఇటీవల తన హాస్టల్ గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రాజీవ్‌గాంధీ నగర్‌లో జరిగిన ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టాల్సిందిగా జిల్లా కలెక్టర్ రవీంద్ర గోస్వామి ఆదేశించారు. విద్యార్థి మరణించిన హాస్టల్‌లో స్ప్రింగ్ ఫ్యాన్లు లేకపోవడంతో అధికారులు దాన్ని సీజ్ చేశారు. ఆ వసతిగృహంలో 32 గదులు ఉండగా... 10 గదుల్లో విద్యార్థులున్నారు. మిగిలిన గదుల్లోని వారిని వేరే చోటుకు తరలించినట్లు అధికారులు తెలిపారు. కోటాలో మొత్తం 4500లకు పైగా వసతిగృహాలు... 40 వేల పీజీ (పెయింగ్ గెస్ట్) గదులు ఉన్నాయి. శిక్షణ కోసం ఏటా దాదాపు 2 లక్షలకు పైగా విద్యార్థులు పలు ప్రాంతాల నుంచి ఇక్కడికి వస్తుంటారు. ఆత్మహత్యల నివారణకు స్థానిక యంత్రాంగం హాస్టళ్లకు మార్గదర్శకాలు గతేడాది జారీ చేసింది. అన్ని హాస్టళ్లు, పీజీల్లో స్ప్రింగ్ లోడెడ్ ఫ్యాన్లను ఏర్పాటుచేయాలని ఆదేశించింది. గతేడాది 26 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడగా... ఈ ఏడాది ముగ్గురు ప్రాణాలు తీసుకోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

# ఎల్‌కె అద్వానీకి భారత రత్న

### శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ



ఢిల్లీ: రాజకీయాల్లో కాకలు తీరిన యోధుడు, బీజేపీ సీనియర్ నేత ఎల్ అద్వాణీ(95)కి దేశంలో అత్యున్నత పౌర పురస్కారం లభించింది. కేంద్ర ప్రభుత్వం ఆయనకు భారత రత్న అవార్డును ప్రకటించింది. ఈ విషయాన్ని ప్రధాని మోదీ శనివారం 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. వెంటనే అద్వానీతో ఫోన్‌లో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. దేశాభివృద్ధిలో అద్వానీది కీలక పాత్ర అని కొనియాడారు. అద్వాణీజీకి భారత రత్న ప్రకటించామని, ఈ తరానికి చెందిన గొప్ప రాజనీతిజ్ఞులలో ఆయన ఒకరని, దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని ప్రధాని 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. కిందిస్థాయి నుండి జీవితాన్ని ప్రారంభించి ఉప ప్రధానిగా సేవలందించారని, అద్వాణీజీ సుదీర్ఘ రాజకీయ జీవితం నుంచి ఎన్నో నేర్చుకోవచ్చునని, పార్లమెంట్‌లో ఆయన అనుభవం ఎన్నటికీ మనకు ఆదర్శప్రాయమని ప్రధాని అన్నారు.

**వెంకయ్యనాయుడి శుభాకాంక్షలు**

భారత అభివృద్ధి స్వాప్నికుడు, నవభారత నిర్మాణ మార్గదర్శకుడు, ప్రజాసేవకే జీవితాన్ని అంకితం చేసిన దేశభక్తుడు లాల్ క్రిష్ణ అద్వాణీకి భారతరత్న ప్రకటించడం ఆనందదాయకమని, ఈసందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. తాను రాజకీయాల్లోకి ప్రవేశించిన నాటినుంచి ఆయన అందించిన మార్గదర్శనం, ప్రత్యేకించి తనపై చూపించిన పుత్రవాత్సల్యం మరువలేనివన్నారు.

**అద్వాణీ రాజకీయ ప్రస్థానం**

లాల్ క్రిష్ణ అద్వాణీ 1927 నవంబర్ 8వ తేదీన అవిభక్త భారత్‌లోని కరాచీ(ప్రస్తుతం పాక్‌లో ఉంది)లో జన్మించారు. అక్కడే పాఠశాల విద్యను పూర్తి చేశారు. 1941లో తన 14 ఏళ్ల వయస్సుకే ఆర్‌ఎస్‌ఎస్‌లో చేరారు. 1947లో ఆర్‌ఎస్‌ఎస్ కరాచీ విభాగం కార్యదర్శిగా పని చేశారు. పాక్‌లోని హైదరాబాద్‌లో గల డీజీ నేషనల్ కాలేజీలో న్యాయవిద్యను పూర్తి చేశారు. దేశ విభజన తర్వాత ముంబయిలో స్థిరపడ్డ అద్వాణీ రాజస్థాన్‌లో సంఘ్ ప్రచారక్‌గా పని చేశారు. ఆ తర్వాత ఢిల్లీ వెళ్లి జనసంఘ్ ప్రధాన కార్యదర్శిగా 1957లో బాధ్యతలు చేపట్టారు. 1966లో ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ ఎన్నికల్లో విజయం సాధించగా ఆ తర్వాత ఏడాది ఆ కౌన్సిల్ అధ్యక్షుడిగా గెలిచారు. 1970-72 మధ్య ఢిల్లీ జన్‌సంఘ్ విభాగం అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు.

**పార్లమెంట్‌లోకి ప్రవేశం**

1970లో ఢిల్లీ నుండి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికై తొలిసారి పార్లమెంట్‌లోకి ప్రవేశించారు. 1976లో రెండోసారి గుజరాత్ నుండి రాజ్యసభకు వెళ్లారు. 1977-80 మధ్య జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. ఆ సమయంలో ఏర్పడిన జనతా పార్టీ ప్రభుత్వంలో సమాచార, ప్రసార శాఖా మంత్రిగా పని చేశారు. 1980లో జనతా పార్టీ ఓడిన అనంతరం రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా కొంతకాలం పాటు పని చేశారు.

**బీజేపీ స్థాపన**

అద్వాణీతోపాటు మరికొంతమంది జనసంఘ్ నేతలు 1980లో జనతా పార్టీని వీడారు. వాజ్‌పేయితోపాటు మరికొంతమంది నేతలతో కలిపి 1980 ఏప్రిల్ 6వ తేదీన భారతీయ జనతా పార్టీని స్థాపించారు. 1982లో మధ్యప్రదేశ్ నుండి మూడోసారి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికయ్యారు. 1996 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటికీ 13 రోజుల్లోనే ఆ ప్రభుత్వం కూలిపోయింది. 1988లో మిత్రపక్షాలతో కలిసి బీజేపీ మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. 1999లో అద్వాణీ గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1998 నుండి 2004 వరకు, బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉంది. అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధానిగా ఉండగా ఆ సమయంలో అద్వానీ హోం మంత్రిగా తరువాత ఉప ప్రధానమంత్రిగా పనిచేశారు.

**అయోధ్య కోసం రథయాత్ర**

అయోధ్యలో రామ మందిర నిర్మాణానికి అడుగులు పడటంలో జరిగిన పోరాటంలో అద్వానీ కీలక పాత్ర పోషించారు. 90 వ దశకంలో రామమందిర ఉద్యమానికి అద్వానీ, మురళీ మనోహర్ జోషి నాయకత్వం వహించారు. ఎల్‌కే అద్వానీ నేతృత్వంలో 1990లో గుజరాత్‌లోని సోమనాథ్ నుంచి అయోధ్యలోని రామ జన్మభూమికి బీజేపీ రథయాత్రను ప్రారంభించింది. మందిర్ వహీ బనాయేంగే నినాదంతో అద్వానీ రామమందిర ఉద్యమాన్ని సామాన్య ప్రజల్లోకి తీసుకెళ్లారు. మురళీ మనోహర్ జోషి కూడా ఈ రథయాత్రలో కీలకంగా వ్యవహరించారు. ఈ రథయాత్రలో ప్రధాని మోదీ కూడా పాల్గొన్నారు.

**పార్టీకి మూడు సార్లు రాజీనామా**

భాజపా వ్యవస్థాపకుల్లో ఒకరైన అద్వాణీ... మూడుసార్లు ఆయన సొంత పార్టీకి రాజీనామా చేయడం గమనార్హం. 2005లో తొలిసారి రాజీనామా చేశారు. పాక్ వ్యవస్థాపకుడు జిన్నాను లౌకికవాది అంటూ కొనియాడారు. పాక్‌లోనూ పర్యటించారు. ఈ వ్యాఖ్యలు భాజపాతో పాటు, ఆరెస్సెస్ వర్గాల్లోనూ తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. పార్టీ సహచరులే తన వెంట నిలవకపోవడం తనను ఎంతో బాధించిందని తన ఆత్మకథలో పేర్కొన్నారు. దీంతో తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేస్తూ పార్టీకి రాజీనామా చేశారు. ఇలా పార్టీలో కొన్ని అంశాలతో విభేదించిన అద్వాణీ మూడుసార్లు పార్టీకి రాజీనామా చేయడం గమనార్హం. 2019 నుండి అద్వాణీ క్రియాశీలక రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉన్నారు.

**నా ఆశయాలు, సిద్ధాంతాలకు దక్కిన గౌరవం: అద్వాణీ**

భారత రత్న అవార్డును స్వాగతించిన ఎల్‌కె అద్వాణీ ఇది తాను నమ్మి ఆచరించిన ఆశయాలు, సిద్ధాంతాలకు దక్కిన గౌరవమని అన్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంతోషకర సమయంలో తనకు వెన్నుదన్నుగా నిలిచిన కటుంబసభ్యులను, లోకం విడిచి వెళ్లిపోయిన తన భార్య కమలను తలుచుకున్నారు. ఈ సందర్భంగా భారత రత్న వాజ్‌పేయి, దీన దయాళ్ ఉపాధ్యాయతో కలిసి పని చేసిన రోజులను నెమరవేసుకున్నారు.

# ప్రపంచంలోనే రద్దీ నగరాల్లో ఆరో స్థానంలో బెంగళూరు

బెంగళూర్: ప్రపంచంలోనే అత్యంత రద్దీ నగరాల జాబితాలో బెంగళూరు నగరం ఆరో స్థానంలో నిలిచింది. డచ్ లొకేషన్ టెక్నాలజీ నిపుణుడు టామ్ టామ్ 2023 సంవత్సరం ఆధారంగా ఈ నివేదికను విడుదల చేశారు. 2022లో ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే నగరాల్లో బెంగళూరు రెండో స్థానంలో నిలవడం గమనార్హం. గత ఏడాది బెంగళూరులో పది కిలోమీటర్ల దూరం ప్రయాణించేందుకు సగటున 29 నిమిషాలు పట్టింది. బెంగళూరులో ప్రస్తుతం 28 నిమిషాల 10 సెకన్ల సమయం పడుతున్నది. 2023లో బెంగళూరులో రద్దీ సమయాల్లో వాహనాల సగటు వేగం గంటకు 18 కిలోమీటర్లు. బెంగళూరు ప్రజలకు ఏడాదిలో సుమారు 132 గంటల ట్రాఫిక్‌లో సమయం వృథా అయ్యింది. 2023 నాటికి ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే నగరంగా లండన్ నిలిచిందని నివేదిక పేర్కొంది. లండన్‌లో సగటు వేగం గంటకు 14 కిలోమీటర్లు. లండన్‌తో పాటు పాటు ఐర్లాండ్‌లోని డబ్లిన్‌లో గంటకు 16 కిలోమీటర్లు. కెనడాలోని టొరంటో నగరంలో గంటకు 18 కిలోమీటర్లు. ఇటలీలోని మిలన్



నగరంలో గంటకు 17 కిలోమీటర్లు. పెరూలోని లిమాలో గంటకు 17 కిలోమీటర్లు. ఈ ఐదునగరాల అత్యంత రద్దీ నగరాల జాబితాలో టాప్-5లో నిలిచాయి. ఇదే జాబితాలో పుణే నగరం సైతం ప్రపంచవ్యాప్తంగా అత్యంత రద్దీగా, ట్రాఫిక్ అత్యధికంగా ఉండే నగరాల జాబితాలో ఏడో స్థానంలో నిలిచింది. పుణేలో పది కిలోమీటర్ల దూరం ప్రమాణం చేసేందుకు 27 నిమిషాల 50 సెకన్ల సమయం పడుతున్నది. ఇక్కడ వాహనాల సగటు వేగం గంటకు 19 కిలోమీటర్లు. పుణే తర్వాత బుకారెస్ట్, మనీలా, బ్రస్సెల్స్ నగరాలున్నాయి. రిపోర్ట్‌లో దేశ రాజధాని రాజధాని ఢిల్లీ అత్యంత రద్దీగా ఉండే నగరాల్లో 44వ స్థానంలో ఉన్నది. ఇక్కడ రద్దీ సమయంలో సగటు వేగం గంటకు 24 కిలోమీటర్లు. ఇదే జాబితాలో ఆర్థిక రాజధాని ముంబయి ప్రపంచవ్యాప్తంగా 54వ స్థానంలో నిలిచింది.

### సిరియా, ఇరాన్ స్థావరాలపై

# అమెరికా ప్రతీకార దాడులు

## 18 మంది మృతి, పలువురికి గాయాలు



వాషింగ్టన్: జోర్డాన్‌లోని అమెరికా స్థావరంపై జరిగిన డ్రోన్ దాడి తరువాత, ఇరాక్, సిరియాల్లో ఇరాన్ బలగాలు, మిలీషియా గ్రూపులపై యుఎస్ మిలిటరీ ప్రతీకార వైమానిక దాడులను శుక్రవారం ప్రారంభించింది. ఈ దాడుల్లో కనీసం 18 మంది చనిపోయారు. పలువురు గాయపడ్డారు. ఇరాన్ మద్దతు గల దళాలు గతం డ్రోన్ దాడిని చేసినట్లు యుఎస్ నిందించింది, అయితే ప్రతిస్పందనగా ఇరాన్ భూభాగంపై దాడి చేయలేదు. ఇరాన్‌తో పూర్తి యుద్ధాన్ని అమెరికా కోరుకోవడం లేదు. ఇరాన్ కూడా ఇదే ఉద్దేశ్యంతో ఉంది. "మా ప్రతిస్పందన ఈరోజు ప్రారంభమైంది. ఇది మేము ఎంచుకున్న సమయాల్లో, ప్రదేశాలలో కొనసాగుతుంది" అని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఒక ప్రకటనలో తెలిపారు. మిడిల్ ఈస్ట్‌లోని, ప్రపంచంలోని మరే భూభాగంలో కానీ తాము ఘర్షణలు కోరుకోవడం లేదని, కానీ తమ దళాలపై దాడులు చేస్తే మాత్రం ప్రతీకార చర్యలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కుడ్స్ ఫోర్స్‌తో పాటు "అనుబంధ మిలీషియా గ్రూపులను" లక్ష్యంగా చేసుకొని దాడులు జరిగాయి. అమెరికన్ దళాలు 85 కంటే ఎక్కువ లక్ష్యాలను ఛేదించాయని యుఎస్ సెంట్రల్ కమాండ్ (సెంట్ కామ్)ఒక ప్రకటనలో తెలిపింది. "వైమానిక దాడులు 125 కంటే ఎక్కువ ఖచ్చితమైన ఆయుధాలను ఉప యోగించాయి" అని సెంట్‌కామ్ తెలిపింది. మిలీషియా గ్రూపులు మరియు ఇరాన్ దళాలకు చెందిన కమాండ్ మరియు కంట్రోల్ మరియు ఇంటెలిజెన్స్ కేంద్రాలు అలాగే రాకెట్, క్షిపణి మరియు డ్రోన్ నిల్వ కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని దాడులు జరిగాయి. సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ వార్ మానిటర్ ప్రకారం ఈ దాడుల్లో కనీసం 18 మంది ఇరాన్ అనుకూల యోధులు మరణించారు. జాతీయ భద్రతా మండలి ప్రతినిధి జాన్ కిర్బీ జర్నలిస్టులతో మాట్లాడుతూ దాడులు దాదాపు 30 నిమిషాల పాటు కొనసాగాయని, డజన్ల కొద్దీ లక్ష్యాలను ఛేధించిన దాడుల వల్ల జరిగిన నష్టాన్ని రక్షణ శాఖ ఇప్పటికీ అంచనా వేస్తోందని, అయితే దాడులు విజయవంతమయ్యాయని యునైటెడ్ స్టేట్స్ విశ్వసిస్తోందని, మరిన్ని జరుగుతాయని స్పష్టం చేశారు. సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ చీఫ్ రమీ అబ్దేల్ రెహమాన్ మాట్లాడుతూ సిరియాలో ఆయుధ డిపోలతో సహా ఇరాన్ అనుకూల గ్రూపులు ఉన్న కనీసం 26 ప్రధాన సైట్‌లు ధ్వంసమయ్యాయని చెప్పారు. సిరియా సరిహద్దు వెంబడి పశ్చిమ ఇరాక్‌లో ఇరానియన్ అనుకూల గ్రూపులకు చెందిన ఒక ఆయుధాల గిడ్డంగి మరియు కమాండ్ సెంటర్‌ను కూడా లక్ష్యంగా చేసుకున్నట్లు ఇరాక్ భద్రతా వర్గాలు మీడియాకు తెలిపాయి, ఫలితంగా కొందరికి గాయాలయినట్లు వెల్లడించాయి.

# పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌కు మరో ఏడేళ్ల జైలు



ఇస్లామాబాద్: పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు దెబ్బ మీద దెబ్బ తలుగుతోంది. ఇప్పటికే పలు కేసుల్లో జైలు శిక్షలు ఎదుర్కొంటున్న ఆయనకు తాజాగా మరో కేసులో శిక్ష పడింది. నిబంధనలకు విరుద్ధంగా నిఖా (పెళ్లి) చేసుకున్నారన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో ఇమ్రాన్, ఆయన భార్య బుష్రా బీబీ కి పాక్ కోర్టు ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. కాగా... తోషఖానా కేసులో ఇప్పటికే వీరిద్దరికీ 14 ఏళ్ల జైలు శిక్ష పడిన విషయం తెలిసిందే. అంతకుముందు అధికారిక రహస్య పత్రాల దుర్వినియోగం కేసులోనూ ఇమ్రాన్‌కు పదేళ్లు శిక్ష విధించారు. పాక్‌లో ఈనెల 8న ఎన్నికలు జరగనున్నాయి. ఈ సమయంలో ఆయనకు వరుసగా శిక్షలు పడటం పాకిస్థాన్ తెహ్రీక్ఇ-ఇన్సాఫ్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బే కానుంది. తాజాగా బుష్రా బీబీ మొదటి భర్త ఖవార్ ఫరీద్ పెట్టిన కేసుపై ట్రయల్ కోర్టు విచారణ జరిపింది. ఇస్లామిక్ నిబంధనల ప్రకారం భర్త చనిపోయిన లేదా విడాకులు తీసుకున్న తర్వాత మరో పెళ్లి చేసుకోవాలంటే కొంతకాలం విరామం తీసుకోవాలి. ఈ నిబంధనలను తన మాజీ భార్య బుష్రా ఉల్లంఘించిందని ఫరీద్ ఆమె పై కేసు పెట్టారు. అంతేగాక, పెళ్లికి ముందు నుంచే బుష్రా, ఇమ్రాన్‌ల మధ్య బంధం కొనసాగిందని ఆరోపించారు. ఈ కేసుపై విచారణ జరిపిన న్యాయస్థానం... ఇమ్రాన్ దంపతులకు ఏడేళ్లు శిక్ష విధి స్తున్నట్లు తీర్పు వెలువరించింది. బుష్రా బీబీ 2017 నవంబరులో ఫరీద్ నుంచి విడా కులు తీసుకున్నారు. ఆ తర్వాత 2018 జనవరిలో ఇమ్రాన్‌ను వివాహం చేసుకున్నారు.



# భారత్‌తో 'విదేశీ ముప్పు'

## తొలిసారి కెనడా ఆరోపణ

కెనడా: తమ గడ్డపై ఖలిస్తానీ ఉగ్రవాదిని హతమార్చడంలో ఢిల్లీ పాత్ర ఉందని ఆరోపించిన నెలల తర్వాత, తమ ఎన్నికలలో జోక్యం చేసుకోగల 'విదేశీ ముప్పు'గా భారత్‌ను కెనడా ప్రభుత్వం పేర్కొంది. కెనడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ డిక్లాసిఫైడ్ ఇంటెలిజెన్స్ రిపోర్ట్‌లో ఈ ఆరోపణ చేసింది. దీనిని గ్లోబల్ న్యూస్ ప్రచురించింది. హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత పాత్ర ఉందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో పేర్కొంటూ గత ఏడాది వచ్చిన ఆరోపణలు మరియు ప్రతి-ఆరోపణల పరంపరలో తాజా ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే నిజ్జర్ హత్యపై వచ్చిన ఆరోపణలను భారత ప్రభుత్వం ఖండించింది. 'విదేశీ జోక్యం మరియు ఎన్నికలు: జాతీయ భద్రతపై అంచనా' పేరుతో అక్టోబర్ 2022లో వచ్చిన నివేదిక భారత్‌ను 'ముప్పు'గా పేర్కొంది. విదేశీ జోక్యం కెనడా ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తోందని హెచ్చరించింది. ఇప్పటికే చైనా, రష్యాలు ఈ ఆరోపణలను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు మొదటిసారిగా భారత్‌పైన కూడా ఇటువంటి ఆరోపణలు కెనడా ప్రభుత్వం చేసింది. ఈ మూడు దేశాల్లో చైనాను చాలా ముఖ్యమైన ముప్పుగా పేర్కొంది.

# మా బోట్లను ఎందుకు అడ్డుకున్నారు

**- భారత్ వివరణ కోరిన మాల్దీవులు**



మహ్మద్ ముయిజ్జు

మాలే: భారత్, మాల్దీవుల మధ్య సంబంధాలు అంతకంతకూ క్షీణిస్తున్నాయి. భారత్ సైనిక బలగాలు తమ దీవులను వదిలివెళ్లాలని అధ్యక్షుడు ముయిజ్జు గడువు విధించిన సంగతి తెలిసిందే. తాజాగా తమ దేశానికి చెందిన ఫిషింగ్ బోట్లను భారత్ బలగాలు అడ్డుకున్నాయని, ఎందుకు ఇలా చేయాల్సివచ్చిందో సమగ్ర వివరాలు సమర్పించాలని భారత ప్రభుత్వాన్ని కోరింది. ఈమేరకు ఆ దేశ విదేశాంగశాఖ అధికారికంగా లేఖ రాసింది. తమ ప్రాదేశిక జలాల్లో చేపల వేట కొనసాగిస్తే అడ్డగించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించింది. దీనిపై ఇప్పటివరకు భారత్ స్పందించలేదు. జనవరి 31న ప్రత్యేక వాణిజ్య జోన్ (ఈఈజెడ్)లో మాల్దీవులకు చెందిన మూడు ఫిషింగ్ బోట్లను ఇండియన్ కోస్టు గార్డు అడ్డగించినట్లు లేఖలో పేర్కొంది. మాల్దీవుల ఈఈజడ్ పరిధిలో వేట సాగిస్తున్న బోట్లను ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా, అంతర్జాతీయ సముద్ర జలాల చట్టాలను ఉల్లంఘించి ఎందుకు అడ్డగించాల్సి వచ్చిందో తెలియజేయాలని కోరింది. కోస్టుగార్డుకు చెందిన 246, 253 బృందాలు ఈ ఘటనకు పాల్పడినట్లు తెలిపింది. మాల్దీవుల అధ్యక్షుడిగా మహ్మద్ ముయిజ్జు ప్రమాణస్వీకారం చేసినప్పటినుంచి భారత్‌తో సంబంధాలు అంతంతమాత్రంగానే ఉంటున్నాయి. గత అధ్యక్షుడు ఇబ్రహీం మహ్మద్ సోలిహ్ భారత్ అనుకూల విధానాలను అవలంబించగా... ముయిజ్జు మాత్రం చైనా బాటలో నడుస్తున్నారు. ఈ క్రమంలోనే చైనా పరిశోధక నౌకను కూడా తమ జలాల్లోకి అనుమతించారు. దీనిపై భారత్ అభ్యంతరం వ్యక్తంచేయగా.. తమ అనుమతితోనే వచ్చిందని వెనకేసుకొచ్చారు.



# అమ్మకానికి అమెజాన్ షేర్లు

న్యూయార్క్: అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ వచ్చే ఏడాదిలో కంపెనీకి చెందిన 50 మిలియన్ల (5 కోట్ల) షేర్లను విక్రయించాలని యోచిస్తున్నారు. ప్రస్తుతం ఒక్కో షేరు ధర 171.8 డాలర్లుగా ఉన్నది. అమెజాన్ షేర్ల మొత్తం విలువ 8.6 బిలియన్ డాలర్లు. కంపెనీ వార్షిక నివేదిక ప్రకారం.. షేర్ల విక్రయానికి సంబంధించిన ప్రణాళిక గతేడాది 8న మొదలైంది. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో ఊహించిన దానికంటే మెరుగైన అమ్మకాలు నమోదవగా.. అమెజాన్ షేర్లు శుక్రవారం దాదాపు 8శాతం పెరిగాయి. కరోనా మహమ్మారి ప్రారంభమైనప్పటి నుంచి గత త్రైమాసికంలో అమెజాన్ ఆన్‌లైన్ అమ్మకాల్లో భారీగా పెరుగుదల నమోదైంది. గత ఏడాది అమెజాన్ షేర్లు 80 శాతానికిపైగా పెరిగి బెంచ్‌మార్క్ ఇండెక్స్ ఎస్అండ్‌పీ 500 ఇండెక్స్‌ను అధిగమించాయి. బెజోస్ 1994లో అమెజాన్‌ను స్థాపించారు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం.. బెజోస్ ప్రస్తుతం 185 బిలియన్ల నికర సంపదతో ప్రపంచంలోని మూడో అత్యంత సంపన్నుడిగా కొనసాగుతున్నారు.

ఇదిలా ఉండగా జెఫ్ బెజోస్ మాజీ భార్య మకెంజీ స్కాట్ సైతం గతేదాది అమెజాన్‌లో తన 25శాతం షేర్లను (6.53 కోట్ల షేర్లు) విక్రయించారు. అమెజాన్‌లో ఆమె వాటా 1.9 శాతానికి తగ్గింది. జెఫ్ బెజోస్, మెకెంజీ స్కాట్ 25 సంవత్సరాల వైవాహిక జీవితం అనంతరం 2019లో విడాకులు ప్రకటించారు. ఆ సమయంలో మెకెంజీ స్కాట్‌కి అమెజాన్‌లో 4శాతం వాటా దక్కగా.. దాని విలువ 36 బిలియన్ డాలర్లు. దాంతో ఆమె ప్రపంచంలోని అత్యంత సంపన్న మహిళల జాబితాలో చేరారు. అయితే, 2019 సంవత్సరంలో ఆమె తన సంపదలో సగభాగాన్ని విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు.


₹1000
18233
రాజధాని అమరావతి రైల్వే లైన్‌కు
'వెయ్యి రూపాయలిచ్చిన' కేంద్రం!
జగన్ రెడ్డికి ఉంది 31 మంది ఎంపీలు
అమరావతి రైల్వే లైన్‌కి
కేంద్రం నుంచి తెచ్చింది..
తలా ఒక రూ.32
31 MPs x Rs.32 = Rs.1,000